RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైదరాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in

సంపుటి : 13 సంచిక : 280 | శనివారం, మార్చి 21 2026 | ఎడిటర్ : బట్టు లక్ష్మీనారాయణ, | పేజీలు : 6 వెల : రూ. 5.00

Hyderabad, Vijayawada, Vishakapatnam Tirupathi, Ananthapuram,Guntur,Nellor,Ongole,kadapa, Medak, Sangareddy, Siddipet, Nalagonda, Karimnagar,

## రూ.3,24,234 కోట్లతో

# రాష్ట్ర బడ్జెట్

● రెవెన్యూ వ్యయం.. రూ.2,34,406 కోట్లు ● మూలధన వ్యయం.. రూ.47,267 కోట్లు ● ఆరు గ్యారంటీల అమలుకు.. రూ.50,713 కోట్లు ● 1.15 కోట్ల కుటుంబాలకు రూ.5 లక్షలతో జీవిత బీమా ● జీవిత బీమా పథకానికి రూ.4 వేల కోట్లు కేటాయింపు ● విద్య, నైపుణ్యాభివృద్ధి రూ. 26,674 కోట్లు కేటాయింపు ● వ్యవసాయ శాఖకు రూ.23,179 కోట్లు ● విద్యుత్ శాఖకు రూ.21,285 కోట్లు పౌరసరఫరాల శాఖకు రూ.7,366 కోట్లు ● పశుసంవర్ధక శాఖకు రూ.1,529 కోట్లు ● విద్యా శాఖకు రూ.26,674 కోట్లు ● వైద్య శాఖకు రూ.13,679 కోట్లు ● కార్మిక శాఖకు రూ.998 కోట్లు ● మహిళ, శిశు సంక్షేమ శాఖకు రూ.3,143 కోట్లు ● ఎస్సీ సంక్షేమం.. రూ.11,784 కోట్లు, ఎస్టీ సంక్షేమం.. రూ.7,934 కోట్లు ● బీసీ సంక్షేమం.. రూ.12,511 కోట్లు ● మైనార్టీ సంక్షేమం.. రూ.3,769 కోట్లు ఉపకార వేతనాలకు రూ.4,343 కోట్లు ● యంగ్ ఇండియా స్కూళ్లకు రూ.5 వేల కోట్లు ● మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్.. రూ.1500 కోట్లు ● మహాలక్ష్మీ పథకం.. రూ.4,305 కోట్లు ● ఇందిరమ్మ ఇళ్లు.. రూ.5,500 కోట్లు, చేయూత పథకం.. రూ.14,861 కోట్లు, రైతు భరోసా.. రూ.18 వేల కోట్లు ● అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశ పెట్టిన డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క







**హైదరాబాద్,మార్చి 20 :** తెలంగాణ ప్రభుత్వం వార్షిక బడ్జెట్‌ను శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. శాసనసభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రవేశపెట్టారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం 2026-27 తెలంగాణ బ్జడెట్‌లో 'ప్రజా క్షేమం సామాజిక న్యాయం' అనే నినాదంతో ముందుకు సాగింది. సంక్షేమం, మౌలిక సదుపాయాలకు సమ ప్రాధాన్యతనిస్తూ, వ్యవసాయం, విద్య, మౌళిక సదుపాయాలు తదితర రంగాలకు భారీగా నిధులు కేటాయించారు. ఈ బడ్జెట్‌లో వ్యవసాయం, విద్య, ప్రజా క్షేమం, సామాజిక న్యాయానికి పెద్దపీట వేసింది సర్కార్. దేశంలోనే తెలంగాణను అన్ని రంగాల్లో నెంబర్ 1 స్థానంలో నిలబెట్టడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని భట్టి స్పష్టం చేశారు. 'మేం పాలకులం కాదు.. ప్రజలకు సేవకులం' అని భట్టి విక్రమార్క తెలిపారు. రూ. 3,24,234 కోట్లతో రాష్ట్ర బడ్జెట్‌ను

మిగతా2లో...

## గోదావరిలో ఐదుగురు గల్లంతు

● ఇద్దరి మృతదేహాలు లభ్యం ● మిగిలిన ముగ్గురి కోసం గాలింపు



**భద్రాచలం,మార్చి 20 :** గోదావరి నదిలో స్నానానికి వెళ్లినవారిలో ఐదు గురు యువకులు గల్లంతుకాగా.. వారిలో ఇద్దరి మృతదేహాలు లభ్యమయ్యాయి. మిగతా ముగ్గురి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

మిగతా2లో...

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్




**అమరావతి,మార్చి 20 :** ముస్లింలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా వారు ట్వీట్ పెట్టారు.ఇస్లాం మతం లో అత్యంత పవిత్రమైన

మిగతా2లో...

## ఎల్పీజిని ప్రజలకు అందుబాటులో ఉంచాలి




అంతర్జాతీయ మార్కెట్‌లో అమ్మడానికి వీల్లేదు

ఎపి హైకోర్టు కీలక ఆదేశాలు

## తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం

అదుపుతప్పి వాహనాలను ఢీకొన్న ఆర్టీసీ బస్సు

ఘటనలో ఏడుగురు దుర్మరణం



**చెన్నై,మార్చి20 :** తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఆర్టీసీ బస్సు అదుపు తప్పి రోడ్డుపై వెళుతున్న ఇతర వాహనాలను ఢీకొట్టిన ఘటనలో ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. మరి కొంతమంది

మిగతా2లో...

## బడ్జెట్‌లో ఆర్భాటపు అంకెలు...ప్రగల్భాలు

● అప్పలకోసం చేసే ప్రయత్నాలే ఎక్కువ

● బడ్జెట్‌పై కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు



**హైదరాబాద్,మార్చి20:** అంకెల ఆర్భాటాలు, కేటాయింపుల ప్రగల్భాలే తప్ప బడ్జెట్‌లో ఒరిగిందేమీ లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఆదాయాన్ని పండ బెట్టి.. అప్పుల కోసం అర్రులు చాచే బ్జడెట్ ఇది అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ శాసనసభలో ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌పై బండి సంజయ్ కుమార్ స్పందిస్తూ తీవ్రంగా విమర్శించారు. 'మోసం.. దగా.. ప్రజా వంచన బ్జడెట్ ఇది' అంటూ వ్యాఖ్యలు చేశారు.మరో రూ.లక్ష కోట్ల అదనపు అప్పు భారం ప్రజలపై మోపడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమవడం సిగ్గు చేటని అన్నారు. రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించడంలో

మిగతా2లో...

## అంతర్జాతీయ ప్రమాణాలతో విపత్తుల శిక్షణా కేంద్రం

– డిజాస్టర్ మేనేజిమెంట్‌పై మంత్రి పొంగులేటి సమీక్ష



**హైదరాబాద్,మార్చి20:** అంతర్జాతీయ ప్రమాణాలతో రాష్ట్ర విపత్తుల నిర్వ హణ శిక్షణా కేంద్రాన్నిఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలను సిద్దం చేయాలని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందుకోసం సంబంధిత విభాగాల నుంచి ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసుకొని కార్యాచరణ రూపొందించాలని సూచించారు. దీనిపై గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో చర్చించి తుది నిర్ణయం తీసుకుం టామని ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ శాఖలకు విపత్తు నిర్వహణపై ఒకే విధమైన శిక్షణను అందించడం, శాస్త్రీయ పద్ధ తుల ద్వారా ప్రాణ నష్టాన్ని, ఆర్థిక నష్టాలను కనిష్ట స్థాయికి తగ్గించడం, క్షేత్రస్థాయిలో, ముఖ్యంగా జిల్లాల్లో విపత్తులను ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంపొందించడం. విపత్తుల నివారణకు సంబంధించి ఇది ఒక అత్యున్నత

మిగతా2లో...

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన సీఎం




**హైదరాబాద్,మార్చి20 :** పవిత్ర రంజాన్( ఈద్-ఉల్-ఫితర్) పండుగ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం సోదర సోదరీమణులు తమ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులందరితో సంతోషంగా రంజాన్ వేడుకలు నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా

మిగతా2లో...

## బడ్జెట్ కేటాయింపులు అధ్వాన్నం

● ఆరు గ్యారెంటీలకు సమాధి కట్టారు ● మహిళల పెన్షన్‌పై మాట్లాడని బడ్జెట్ ● పేదలపట్ల చిత్తశుద్ధి లేని బడ్జెట్ ఇది

● భట్టి కేటాయింపులపై హరీష్ రావు పెదవివిరుపు



**హైదరాబాద్,మార్చి20 :** తెలంగాణ బడ్జెట్‌పై బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి హరీష్‌రావు పెదవి పరిచారు. ఇదొక ఝూటా బ్జడెట్ అని, బోగస్ బడ్జెట్ అని ఆయన మండిపడ్డారు. ఈ బడ్జెట్‌తో ప్రభుత్వం అన్ని వర్గాల వారిని మోసం చేసిందని విమర్శించారు. ఉద్యోగుల సమస్యలను, ఆర్టీసీ కార్మికుల సమస్యలను, నిరుద్యోగల సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. వృద్ధులకు, వికలాంగులకు ఇచ్చిన పించన్ పెంపు హామీలను కూడా సర్కారు మరిచిపోయిందని ఎద్దేవా చేశారు. మహిళలకు నెలకు రూ. 2,500 పెన్షన్ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఇందులో సకలజనుల దక్కింది గుండు సున్నా తప్ప ఏమీ లేదని హరీష్‌రావు విమర్శించారు. అంకెలగారడీ,

మిగతా2లో...

## నా... మాట!

రాతలకందని అక్షరాలు ఎన్నిరాసిన,
మాటలకందని ముచ్చట్లు ఎన్ని చెప్పిన,
సామాన్యుల బతుకుల్లో కష్టాలు గానిగేద్దుల లెక్కనే తిరుగుతున్నాయి..
కోత్త పండుగలు ఏ కక్ష్యలో ప్రవేశించిన,
తెలుగు సంవత్సర జన్మ రాశుల్లో,
ఎన్ని గ్రహాలు తోంగి చూసిన,
పేదల జీవితాల్లో ఇంకా, అమావాస్య చీకట్లు అట్లనే ఉన్నాయి..
కాళ్ళక్రింద నలిగిపోతున్నా మానవవిలువలు,
విషబీజాలతో ప్రాణం పోసుకొన్న నేటి సమాజం..
నకనకలాడే కడుపాకలిని తీర్చుకోడానికి,
పెనుగులాటలాడుతున్నా అభాగ్యుల రోదనలు
ఈ దేశాన్ని వెక్కిరిస్తున్నాయి..
కుల,మతాల రాజకీయాల ఆటలో సామాన్యులే, నలిగిపోతున్నారు..
ఎన్ని ప్రభుత్వాలు మారిన,నిరుపేదల జీవితాలు ఇంకా అధ్వనంగానే ఉన్నాయి..
ఈ కోత్త సంవత్సర ఉగాది పర్వదినం నుండైనా, పేద,మధ్యతరగతి ప్రజల బతుకుల్లో వెలుగులు నిండాలని మనస్పూర్తిగా కోరుకుంటూ,
హైదరాబాద్ ఎస్టేట్స్ పాఠకులకు,ఉగాది శుభాకాంక్షలు!

పెద్దపల్లి రాజన్న : 9848174314

RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

హైదరాబాద్ ఎస్టేట్

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

తెలుగు దిన పత్రిక

# రూ.3,24,234 కోట్లతో రాష్ట్ర బడ్జెట్

(మొదటి పేజీ తరువాయి)

ప్రవేశపెట్టారు. ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక న్యాయం అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. అంబేద్కర్ అడుగు జాడల్లోనే పాలన సాగిస్తున్నట్లు తెలిపారు. అటు శాసనమండలిలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. బడ్జెట్ అంటే అంకెల చుట్టూ తిరగడం కాదని, అభివృద్ధి సంఖ్యలను ఆవిష్కరించడమని భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణ అభివృద్ధి లక్ష్యంగా తాము చేస్తున్న కృషికి బడ్జెట్ తార్కాణమని, గత రెండేళ్ల అభివృద్ధి ఇందుకు నిదర్శనమని అన్నారు. మొత్తం బడ్జెట్.. రూ.3,24,234 కోట్లు కాగా, అందులో రెవెన్యూ వ్యయం.. రూ.2,34,406 కోట్లు, మూలధన వ్యయం.. రూ.47,267 కోట్లుగా చూపారు. బడ్జెట్ ప్రసంగంలోని ముఖ్యాంశాలు పరిశీలిస్తే.. 1.15 కోట్ల కుటుంబాలకు రూ.5 లక్షలతో జీవిత బీమా.. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి రూ.4 వేల కోట్లు కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. ఆరు గ్యారంటీల అమలుకు.. రూ.50,713 కోట్లు కేటాయించారు. బడ్జెట్ లో 5 కీలక రంగాలకు భట్టి ప్రాధాన్యతనిచ్చారు. వ్యవసాయం, రైతు సంక్షేమం రూ. 23,179 కోట్లు కేటాయించారు. రైతులకు పెట్టుబడి సాయం అందించే రైతు భరోసా, పంట బీమా, రుణమాఫీ పథకాలకు తెలంగాణ బడ్జెట్లో అగ్రతాంబూలం ఇచ్చారు. సన్న రకం వడ్లకు క్వింటాలుకు రూ. 500 బోనస్ ఇవ్వడంపై ప్రత్యేక దృష్టి సారించారు. సర్కారు విద్యారంగానికి భారీగా నిధులు కేటాయించింది. విద్య, నైపుణ్యాభివృద్ధి రూ. 26,674 కోట్లు కేటాయించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ పేరిట అంతర్జాతీయ ప్రమాణాలతో గురుకుల పాఠశాలల నిర్మాణం, స్కిల్ యూనివర్సిటీతో యువతకు ఉపాధి కల్పించేందుకు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు, స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లకు భారీగా నిధులు కేటాయించారు. ప్రజా పాలన – ఆరు గ్యారెంటీలకు బడ్జెట్‌లో ప్రాధాన్యం ఇస్తూ మహాలక్ష్మి, గృహజ్యోతి (200 యూనిట్ల ఉచిత విద్యుత్), రూ. 500 కే గ్యాస్ సిలిండర్ వంటి ఆరు గ్యారెంటీల అమలుకు అవసరమైన నిధులను పుష్కలంగా కేటాయించారు.. మౌలిక సదుపాయాలకు గాను మూలధన వ్యయం రూ. 47,267 కోట్లు కేటాయించారు. రాష్ట్రంలో రోడ్లు, భవనాలు, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం ద్వారా శాశ్వత ఆస్తుల కల్పనకు ప్రాధాన్యత ఇచ్చారు. గత పాలనలో ఆగిపోయిన పనులను పూర్తి చేయడంపై దృష్టి పెట్టారు. సామాజిక భద్రత లోబీమా పథకాలను చేర్చారు. ప్రతి పేద కుటుంబానికి ధీమా కల్పించేందుకు 'ఇందిరమ్మ కుటుంబ జీవన బీమా పథకం' కింద రూ. 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించడం ఈ బడ్జెట్‌లో ఒక కీలక అడుగుగాభావించాలి. జూన్ 2 నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలు చేస్తారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ప్రకటించారు. ప్రీ ప్రైమరీ నుంచి ఇంటర్ వరకు విద్యార్థులకు అల్పాహారం అందిస్తారు. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు నగదు రహిత ఆరోగ్య భద్రత పథకం. ప్రతి ఉద్యోగికి డిజిటల్ హెల్త్ కార్డు అందచేస్తారు. ఐటీఐ, ఏటీసీల్లో చదివే విద్యార్థులకు నెలకు రూ.2 వేల ఉపకారవేతనం ఇస్తారు. రూ.73,383 కోట్ల కొత్త రుణాలకు ప్రతిపాదన చేపట్టారు.. కేటాయింపులను పరిశీలిస్తే.. వ్యవసాయ శాఖకు రూ.23,179 కోట్లు, విద్యుత్ శాఖకు రూ.21,285 కోట్లు, పౌరసరఫరాల శాఖకు రూ.7,366 కోట్లు, పశుసంవర్ధక శాఖకు రూ.1,529 కోట్లు, విద్యా శాఖకు రూ.26,674 కోట్లు, వైద్య శాఖకు రూ.13,679 కోట్లు, కార్మిక శాఖకు రూ.998 కోట్లు, మహిళ, శిశు సంక్షేమ శాఖకు రూ.3,143 కోట్లు, పర్యాటక రంగానికి రూ.1,224 కోట్లు, ఎస్సీ సంక్షేమం.. రూ.11,784 కోట్లు, ఎస్టీ సంక్షేమం.. రూ.7,934 కోట్లు, బీసీ సంక్షేమం.. రూ.12,511 కోట్లు, మైనార్టీ సంక్షేమం.. రూ.3,769 కోట్లు, కల్యాణ లక్ష్మి పథకం.. రూ.3,683 కోట్లు, ఉపకార వేతనాలకు రూ.4,343 కోట్లు, యంగ్ ఇండియా స్కూళ్లకు రూ.5 వేల కోట్లు, మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్.. రూ.1500 కోట్లు, ఉస్మానియా యూనివర్సిటీ కి రూ.వెయ్యి కోట్లు, మెట్రో రైలు ఫేజ్–2.. రూ.600 కోట్లు, మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ పథకం.. రూ.723 కోట్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ.. రూ.1143 కోట్లు, గృహజ్యోతి పథకానికి రూ.2,080 కోట్లు, వ్యవసాయ ఉత్పత్తులకు బోనస్.. రూ.3500 కోట్లు, మహాలక్ష్మి పథకం.. రూ.4,305 కోట్లు, ఇందిరమ్మ ఇళ్లు.. రూ.5,500 కోట్లు, చేయూత పథకం.. రూ.14,861 కోట్లు, రైతు భరోసా.. రూ.18 వేలకోట్లు, ఆరు గ్యారంటీల అమలుకు.. రూ.50,713

# బడ్జెట్‌లో ఆర్భాటపు అంకెలు...ప్రగల్భాలు

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ హ్యాట్రిక్ కొట్టిందని అన్నారు. కేంద్రంపై ఆధారపడటం తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకేమీ చేయలేదని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. రైతు భరోసా నిధులు రెండు విడతలు ఎగ్గొట్టినట్లేనా అని కేంద్రమంత్రి ప్రశ్నించారు. కౌలు రైతులు, వ్యవసాయ కూలీల నోట్లో మళ్లీ మట్టి కొట్టారని ఆరోపించారు. 'మహిళలను మళ్లీ వంచించారు... తులం బంగారం తుస్.. రూ.2,500లు నిల్' అని అన్నారు. అవ్వాతాతల నోట్లో మట్టి కొట్టారని.. రూ.4 వేల పెన్షన్ పెంపు గురించి ఊసే లేదని విమర్శించారు. నిరుద్యోగులను పట్టించుకోవడం లేదని.. బ్జడెట్‌లో నిరుద్యోగ భృతి అంశమే లేదని ఆయన అన్నారు. విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా కార్డు అంటూ ప్రకటించినా ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని తెలిపారు. ఆరు గ్యారంటీలకు పాడె కట్టే బ్జడెట్ ఇదని మండిపడ్డారు. ఆరోగ్యశ్రీకి కేటాయింపుల కంటే గత బకాయిలే ఎక్కువగా ఉన్నాయని ఆయన ఆరోపించారు. విద్యకు 16 శాతం నిధులు కేటాయించాలని విద్యాశాఖ కమిషన్ ప్రతిపాదించినా 8 శాతానికే పరిమితం చేశారని బండి సంజయ్ విమర్శించారు. దేవాదాయ శాఖకు గత బ్జడెట్‌లో రూ.190 కోట్లు కేటాయించినా ఈసారి ప్రస్తావనే లేదని అన్నారు. 12 ఏళ్లకు ఒకసారి వచ్చే పుష్కరాలకు కంటి తుడుపు కేటాయింపులు మాత్రమే ఇచ్చారని తెలిపారు. 56 శాతం బీసీ జనాభాకు కేవలం 4 శాతం మాత్రమే కేటాయింపులు చేశారన్నారు. ఎస్సీ, ఎస్టీలకు కూడా బ్జడెట్‌లో అన్యాయం జరిగిందని ఆయన ఆరోపించారు. మైనారిటీలకు గతేడాది కంటే ఎక్కువ నిధులు కేటాయించడం విడ్డూరమని వ్యాఖ్యానించారు. రూ.లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చామని ఆర్థిక మంత్రి చెప్పడం సిగ్గు చేటని విమర్శించారు. దావోస్, గ్లోబల్ సమ్మిట్ పేరుతో వచ్చిన పెట్టుబడుల వివరాలు వెల్లడించే దమ్ము ఉందా అని ప్రశ్నించారు. రెండేళ్లలో దిగిపోయే ప్రభుత్వమే కదా అని.. ఇష్టారాజ్యంగా అప్పులు చేస్తున్నారని అన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే గత బీఆర్ఎస్ ప్రభుత్వంతో పాటు కాంగ్రెస్ చేసిన అప్పుల భాగోతంపై పూర్తి స్థాయి విచారణ చేపడతామని కేంద్రమంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు.

# బడ్జెట్ కేటాయింపులు అధ్వాన్నం

(మొదటి పేజీ తరువాయి)

మాటల గారడీ తప్ప ప్రభుత్వానికి పేదలపట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేదనే విషయం ఈ బడ్జెట్ ద్వారా అర్థమవుతోందని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలప్పుడు ప్రజలకు అభయహస్తమని హామీ ఇచ్చారని, ఇప్పుడు మూడో బడ్జెట్‌లో కూడా రిక్తహస్తమే మిగిల్చారని ఆరోపించారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడేళ్లు కాలేదుగానీ మూడున్నర లక్షల కోట్లు అప్పులు చేసిందని, తెచ్చిన ఆ అప్పుతో ఏం చేశారని ప్రభుత్వాన్ని నిలదీశారు. బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలబెడితే.. కాంగ్రెస్ తన రెండున్నరేళ్ల పాలనలో వెనుకపడేసిందని హరీష్‌రావు విమర్శించారు. బడ్జెట్ ప్రసంగం సందర్భంగా భట్టి అంబేద్కర్ సూక్తులు, రాజ్యాంగ విలువలను వల్లెవేశారని, పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను వెనుక కూసోబెట్టుకుని రాజ్యాంగ విలువల గురించి ఆయన మాట్లాడటం సిగ్గుచేటని మండిపడ్డారు. ఆరు గ్యారంటీలకు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క గోరీ కట్టారని దెప్పిపొడిచారు. ఈ బ్జడెట్‌ను చూస్తే ఎన్నికల హామీలపై కాంగ్రెస్ సర్కార్‌కు చిత్తశుద్ధి లేదనే విషయం అర్థమైందని అన్నారు. గతం కంటే 20పేజీలు పెంచారు తప్ప.. హామీలకు కేటాయింపులు ఎందుకు లేవని ప్రశ్నించారు. ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి.. అసెంబ్లీ సాక్షిగా అబద్ధం చెప్పారని ధ్వజమెత్తారు. సీఎం ప్రజలకే కాదని.. ఎమ్మెల్యేలకు సైతం అందుబాటులో ఉండటం లేదని హరీశ్‌రావు విమర్శించారు. కాంగ్రెస్ హయాంలో 3లక్షల పింఛన్లు కట్ చేసి.. 2లక్షల కొత్త పెన్షన్లు ఇస్తామంటున్నారని అన్నారు. కోటీశ్వరులు సంగతి అటుంచి.. మొదట మహిళలకు ఇస్తామన్న రూ. 2,500 వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజీవ్, ఇందిరమ్మ పేర్లతో అమలవుతోన్న స్కీంలకు సైతం కేటాయింపులు ఎందుకు చేయలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. కాంగ్రెస్‌ది.. అభయ హస్తం కాదని.. రిక్త హస్తమని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానిది మూడు ముక్కలాట తప్ప.. విజన్ లేదని దెప్పిపొడిచారు. బ్జడెట్‌లో అన్నివర్గాలకు మొండి చెయ్యి చూపారని ఆగ్రహించారు. మూడున్నర లక్షల కోట్లు అప్పులు తెచ్చి.. రేవంత్ చేసిందేమీ లేదని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో సచివాలయం, కాళేశ్వరం, చెక్ డ్యాంలు కట్టామని ప్రస్తావించారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలను వెనుక కూర్చోపెట్టుకుని భట్టి.. రాజ్యాంగ విలువల గురించి మాట్లాడటం సిగ్గుచేటని ఆగ్రహించారు. కాంగ్రెస్ హయాంలో స్కాంలు తప్ప.. స్కీంలు లేవని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. మేడారం టెండర్లలో స్కాం జరిగిందని మంత్రి బిడ్డ స్వయంగా చెప్పారని గుర్తుచేశారు. గురుకుల పిల్లలకు కడుపు నిండా అన్నం పెట్టలేని సీఎం రేవంత్‌రెడ్డి.. ఇప్పుడేమో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ అంటున్నారని దెప్పిపొడిచారు. పెట్టుబడుల విషయంలో ప్రభుత్వానివి కట్టుకథలని విమర్శించారు. అక్రమ సంపాదన దాచుకోవటానికే ముఖ్యమంత్రి విదేశీ పర్యటనలు చేస్తున్నారని ఆరోపించారు. మూడు సార్లు రైతుబంధు ఎగ్గొట్టినందుకు రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పాలన గాడి తప్పటం వలనే తలసరి ఆదాయం తగ్గిందని అన్నారు. పారిశ్రామికవేత్తలకు తుపాకులు పెట్టి మాముళ్ల వసూళ్లు చేస్తున్నారని ఆరోపించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి యాదాద్రిని మూసేస్తామంటే.. భట్టి ఏమో యాదాద్రి తెలంగాణకు గర్వకారణమని అంటున్నారని అన్నారు. సింగరేణి గురించి కాంగ్రెస్‌కు మాట్లాడే హక్కు లేదన్నారు. సింగరేణిని కుంభకోణాల గనిగా మార్చారని హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ప్రేమాభిమానాల పరిమళం రంజాన్...

## - ముస్లింలకు శుభాకాంక్షలు తెలియజేసిన కేసీఆర్




**హైదరాబాద్,మార్చి 20 :** రంజాన్ మాసం ఆఖరి పర్వదినమైన 'ఈద్ ఉల్ ఫితర్' సందర్భంగా బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖర్‌రావు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతిరోజూ ప్రత్యేక దైవ ప్రార్థనలు, ఉపవాస దీక్షలు, భక్తి శ్రద్ధలతో ముస్లింలు పవిత్ర రంజాన్ మాసాన్ని ఆచరిస్తారని, ఈ సందర్భంగా పరస్పర శాంతి, సహనం, సౌభ్రాతృత్వం, ప్రేమాభిమానాలు పరిమళిస్తాయని పేర్కొన్నారు. లౌకికవాద విలువలకు ప్రాధాన్యమిస్తూ, విభిన్న మతాల సంస్కృతీ సంప్రదాయాలు, ఆచారాలను గౌరవిస్తూ, గంగా జమునా తహజీబ్‌కు ప్రతీకగా బీఆర్ఎస్ పాలన కొనసాగిందని తెలిపారు. రాష్ట్రంలో ముస్లిం మైనారిటీల సంక్షేమం, ప్రగతి కోసం విద్య తదితర రంగాల్లో అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు వారి జీవన విధానంలో గుణాత్మక మార్పునకు దోహదం చేశాయని వివరించారు. ప్రగతి తిరిగి పుంజుకుని, రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో జీవించాలని కేసీఆర్ ఆకాంక్షించారు.

# ప్రీమియం పెట్రోల్‌పై రూ.2 పెంపు

- బల్క్ డీజిల్‌పై రూ.22 అదనపు భారం
- యుద్ధం నేపథ్యంలో పెట్రో వాత మొదలు




**న్యూఢిల్లీ,మార్చి 20 :** పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో దేశంలో పెట్రో వాత మొదలైంది. దేశంలో శుక్రవారం ప్రీమియం లేదా హయ్యర్ గ్రేడ్ పెట్రోల్ ధర లీటరుకు రూ.2 చొప్పున పెరిగింది. అదే విధంగా పారిశ్రామిక వినియోగం కోసం కొనుగోలు చేసే బల్క్ డీజిల్ రేటు లీటరుకు దాదాపు రూ. 22 పెరిగింది. పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా ప్రపంచ చమురు ధరలు పెరగడంతో ఈ పెంపు ఏర్పడింది.అయితే సాధారణ పెట్రోల్, డీజిల్ ధరల్లో ఎటువంటి మార్పు లేదు. ప్రీమియం 95–ఆక్టేన్ పెట్రోల్ ధర ఢిల్లీలో లీటరు రూ. 99.89 నుంచి రూ. 101.89కి పెరిగింది. అదే విధంగా బల్క్ లేదా ఇండస్ట్రియల్ డీజిల్ ధర ఢిల్లీలో లీటరు రూ.87.67 నుంచి రూ. 109.59కి చేరుకుంది. ఇరాన్ యుద్ధం తీవ్రస్థాయికి చేరుకోవడంతో గురువారం అంతర్జాతీయ ముడి చమురు ధర బ్యారెల్ 119 డాలర్లు ఉంది.

# గోదావరిలో ఐదుగురు గల్లంతు

(మొదటి పేజీ తరువాయి)

ఈ ఘటన శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం సరిహద్దు ప్రాంతం కూనవరంలో జరిగింది. వివరాల్లోకి వెళితే.. అమరావతిలోని ఎస్ఆర్ఎం కళాశాలలో ఇంజినీరింగ్ చదువుతున్న ఏడుగురు విద్యార్థులు కూనవరం రోడ్డులోని గోదావరి నదిలో స్నానాలు చేసేందుకు దిగారు. నది లోతు తెలియకపోవడంతో ప్రమాదవశాత్తూ వారిలో ఐదుగురు యువకులు గల్లంతవగా, మిగిలిన ఇద్దరు ఒడ్డుకు చేరుకొన్నారు. గమనించిన స్థానికులు వారికోసం బోట్లపై వెళ్లి గాలింపు చర్యలు చేపట్టగా.. చారుగుండ్ల శ్రీకర్ (భద్రాచలం), పొడిచేటి అభిరామ్ (భద్రాచలం) మృతదేహాలు లభ్యమయ్యాయి. మరో ముగ్గురు గోక తేజ (ఉయ్యూరు), నవదీప్ (ఉయ్యూరు), పాశం సతీష్ కుమార్ (మదనపల్లి) కోసం అధికారులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. గోదావరి ఘటనపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాలింపు చర్యలు వేగవంతం చేయాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. భవిష్యత్‌లో గోదావరి పరివాహక ప్రాంతంలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్ఠ చర్యలు చేపట్టాలని రెవెన్యూ, పోలీసు యంత్రాంగాన్ని ఆదేశించారు.

# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్

(మొదటి పేజీ తరువాయి)

ఈ రంజాన్ నెలలో ఉపవాసదీక్షలు, ప్రార్థనలు మనసును పవిత్రం చేసుకోవడానికి, మంచి మార్గంలో నడవడానికి, పరస్పర ప్రేమాభిమానాలను పెంపొందించడానికి ఒక మంచి అవకాశమని సీఎం తెలిపారు. పేదలకు దానం చేయడం ద్వారా సమాజంలో సమానత్వం పెరుగుతుందని చెప్పుకొచ్చారు. ఈ రంజాన్ మీ జీవితంలో ఆనందం, శాంతి, ఆరోగ్యం, ఐశ్వర్యం నింపాలని ఆకాంక్షిస్తున్నానని పేర్కొన్నారు. మీరు చేసే ప్రతి ప్రార్థనకు అల్లాహ్ ఆశీస్సులు లభించి, మీ కోరికలు అన్నీ నెరవేరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటుంటూ ఈద్ ముబారక్ అని సీఎం ట్వీట్ పెట్టారు.

# ఎల్పీజిని ప్రజలకు అందుబాటులో ఉంచాలి

**అమరావతి,మార్చి 20 :** పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధం కారణంగా దేశవ్యాప్తంగా వంట గ్యాస్ కొరత ఏర్పడిన నేపథ్యంలో హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. చమురు శుద్ధి సంస్థలు ఎల్పీజీని అంతర్జాతీయ మార్కెట్లో విక్రయించడానికి వీల్లేదని స్పష్టం చేసింది. ఈ మేరకు కాన్ఫిడెన్స్ పెట్రోలియం ఇండియా లిమిటెడ్‌కు ఆదేశాలు జారీ చేసింది. దేశంలో ఎల్పీజీ కొరత ఉన్న సమయంలో చమురు శుద్ధి సంస్థలు అంతర్జాతీయ మార్కెట్లో విక్రయాలకు పాల్పడితే.. అది సామాన్య ప్రజలకు తీరని నష్టంతో పాటు కష్టాలను కలిగిస్తుందని కోర్టు స్పష్టం చేసింది. వినియోగదారులకు వంట గ్యాస్ సరఫరా చేసేందుకు వీలుగా గ్యాస్ను పంపిణీదారులకు మాత్రమే సరఫరా చేయాలని ఆదేశించింది.ఈ రాశుల వారికి ధనయోగం పక్కా!దేశంలోని చమురు శుద్ధి కర్మాగారాలు ప్రొపేన్, బ్యూటేన్ నిల్వలను గరిష్టంగా ఎల్పీజీ ఉత్పత్తి కోసం ఉపయోగించడంతో పాటు ఉత్పత్తి చేసిన ఎల్పీజీని ప్రభుత్వ రంగ సంస్థలైన ఐఓసీఎల్, హెచ్పీసీఎల్, బీపీసీఎల్లకు అందుబాటులో ఉంచి.. దానిని కేవలం దేశీయ వినియోగదారులకు మాత్రమే సరఫరా చేయాలంటూ ఈ నెల 5న జారీ చేసిన స్వీయ ఉత్తర్వుల కఠిన అమలుకు చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ వ్యవహారంలో కౌంటర్లు దాఖలు చేయాలని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ, కాన్ఫిడెన్స్ పెట్రోలియం ఇండియా లిమిటెడ్లను ఆదేశించింది. ఇందులో భాగంగా వారికి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఏప్రిల్ 2కు వాయిదా వేసింది.

# తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ సంఘటన సేలం జిల్లాలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గురువారం ఉదయం ఓ ఆర్టీసీ బస్సు కోయంబత్తూరు నుంచి సేలం బయలుదేరింది. బస్సు ఉత్తమ శోలపురం దగ్గర హైవేపై వెళుతుండగా అదుపుతప్పింది. డివైడర్‌ను దాటుకుని అవతలి వైపు రోడ్డుపైకి దూసుకెళ్లింది. ఆ రోడ్డుపై వెళుతున్న ఓ బైక్‌తో పాటు టెంపోను ఢీకొట్టింది. బైక్, టెంపో నుజ్జునుజ్జయ్యాయి. బైకుపై ప్రయాణిస్తున్న ఓ మహిళతో పాటు ఆమె కూతురు అక్కడికక్కడే మరణించారు. ఇక.. టెంపోలో ప్రయాణిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. చనిపోయిన వారిలో 11 నెలల చంటిపాప కూడా ఉండటం విషాదకరం.మాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ టీమ్ సభ్యులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలు మొదలుపెట్టారు. గాయపడినవారిని చికిత్స కోసం దగ్గరలోని ఆస్పత్రికి తీసుకెళ్లారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అతివేగం కారణంగానే బస్సు అదుపుతప్పి ఉంటుందని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనపై సీనియర్ పోలీస్ అధికారి ఒకరు మాట్లాడుతూ.. 'ప్రమాదానికి సంబంధించి పూర్తి దర్యాప్తు జరుగుతోంది. దర్యాప్తు ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటాం' అని అన్నారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన సీఎం

(మొదటి పేజీ తరువాయి)

రేవంత్ రెడ్డి అన్నారు. ఉపవాస దీక్షలు, ప్రార్థనలతో ఆధ్యాత్మిక చింతన పెంచుకునే ఈ పండుగ.. సోదరభావాన్ని పెంపొందించాలని ఆకాంక్షించారు. ముస్లింల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, లౌకికవాదానికి పెద్దపీట వేస్తామని ఆయన పేర్కొన్నారు.'రంజాన్ పండుగ లౌకికవాదానికి, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుంది. ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ ఉద్భవించిన రంజాన్ మాసంలో ముస్లింలు అనుసరించే కఠోర ఉపవాస దీక్షలు, క్రమశిక్షణతో నిర్వహించే ప్రార్థనలు, జకాత్, ఫిత్రా పేరుతో పేదలకు చేసే దాన ధర్మాలు మానవాళికి ఆదర్శంగా నిలుస్తాయి' అని రేవంత్ రెడ్డి చెప్పారు. గంగా జమునా తెహజీబ్‌కు తెలంగాణ ప్రతీక అని, ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందని ఆయన గుర్తుచేశారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలంతా కలిసిమెలిసి సుఖ సంతోషాలతో జీవించేలా అల్లా దువా ఉండాలని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు.

# అంతర్జాతీయ ప్రమాణాలతో విపత్తుల శిక్షణా కేంద్రం

(మొదటి పేజీ తరువాయి)

పరిశోధన మరియు పాలసీ సపోర్ట్ కేంద్రంగా పనిచేస్తుందని అన్నారు. శుక్రవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో విపత్తుల నిర్వహణా విభాగం, ఫైర్ సర్వీసెస్, ఎస్‌డిఆర్ఎఫ్, హైడ్రా, ఐ సిసిసి విభాగాలతో మంత్రి గారు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ విపత్తులు సంభవించినప్పుడు కేవలం సహాయక చర్యలకే పరిమితం కాకుండా, ముందస్తు సన్నద్ధతతో నష్టాన్ని తగ్గించే లక్ష్యంతో 'స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్' ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. విపత్తుల నిర్వహణలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎటువంటి విపత్తులనైనా ఎదుర్కొనేలా అత్యాధునిక పరికరాలను కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. వరదలు, అగ్నిప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో త్వరితగతిన స్పందించడానికి కచ్చితమైన సమాచార వ్యవస్థ, రియల్ టైమ్ మానిటరింగ్, సాధ్యమయ్యేలా విపత్తు ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు, డ్రోన్‌లు, హైస్పీడ్ బోట్లు వంటివాటిని కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి దానకిశోర్ , అగ్నిమాపకశాఖ డైరెక్టర్ విక్రమాన్ సింగ్, హైడ్రా కమీషనర్ రంగనాథ్, ఐసిసిసి డైరెక్టర్ కమల్‌హాసన్‌రెడ్డి, స్పెషల్ పోలీస్ బెటాలియన్ అడిషనల్ డిజీ సంజయ్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక

# కరెంటు షాక్‌కు రైతు బలి, పొలంలోనే ప్రాణాలు కోల్పోయినఅంజయ్య



(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చ్ 20:-రంగారెడ్డి జిల్లా యాచారం మండలం: పరిధిలోని నజిక్ సింగారం గ్రామంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం, పున మూర్తి అంజయ్య (50) వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించు కుంటూ జీవనం సాగిస్తున్నాడు. శుక్రవారం ఉదయం అంజయ్య తన వ్యవసాయ పొలం వద్దకు వెళ్లాడు. గురువారం రాత్రి కురిసిన వర్షం కారణంగా పొలంలోని బోరు మోటార్ పనిచేయకపోవడంతో, మోటార్ సమస్యను పరిష్కరించేందుకు స్టార్టర్ సమీపంలో మరమ్మత్తులు చేస్తుండగా అకస్మా త్తుగా కరెంటు షాక్ తగిలింది. తీవ్రంగా గాయపడిన అంజయ్య అక్కడికక్కడే ప్రాణాలు కోల్పో యాడు. ఈ సంఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. అంజయ్య మృతితో కుటుంబం దుఃఖసాగరంలో మునిగిపోయింది. మృతుడి కుటుంబానికి ప్రభుత్వం తక్షణ సహా యం అందించాలని, సంబంధిత అధికారులు అండగా నిలవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# దేవరకొండ నియోజకవర్గ ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు

**– బిఆర్ఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్**




హైదరాబాద్ స్టేట్ న్యూస్ ప్రతినిధి దేవరకొండ :రంజాన్ పండుగ సందర్భంగా దేవరకొండ నియోజకవర్గంలోని ముస్లిం సోదరసోదరీమణులకు బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ శుభాకా ంక్షలు తెలిపారునెలరోజుల పాటు ఉపవాస దీక్షలతో రంజాన్ మాసం శాంతి,ప్రేమ,దయ, సౌభ్రాతృత్వ గుణాలను పంచుతు ందని, తెలంగాణలో గంగా జమునా తహజీబ్ కు రంజాన్ పండుగ ప్రతీక అని ఆయన తెలి పారు.దేవరకొండ నియోజకవర్గ ప్రజలంతా భక్తి, శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో ఇంటిల్లిపాది రంజాన్ పండుగను జరుపు కోవాలని ఆయన ఆకాంక్షించారు.మైనారిటీల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర తోలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అమలు చేసిన పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు ముస్లింల జీవితాల్లో వెలుగులు నింపాయని, అవన్నీ ప్రస్తుతం గుణాత్మక ఫలితాలనిస్తున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ సర్కార్ మైనారిటీల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ సర్కార్ హయాంలో అమలైన ప్రజా సంక్షేమ పథకాలు యావత్ దేశానికే దిక్సూచిగా మారాయని ఆయన తెలిపారు.

# ఘనంగా జరగనున్న శ్రీరామ శోభాయాత్రకు వీర్లపల్లి శంకర్ కు ఆహ్వానం




(హైదరాబాద్ ఎస్టేట్ (ప్రతినిధి) మార్చ్ 20:-షాద్‌నగర్ పట్టణంలో ఈనెల 27న శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించనున్న శ్రీరామ శోభాయాత్రకు ఏర్పాట్లు జోరుగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా హిందూ వాహిని సభ్యులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ని మర్యాదపూర్వకంగా కలిసి శోభాయాత్రకు ఆహ్వానం అందజేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే శంకర్ పిలుపునిచ్చారు. అదేవిధంగా మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వాంఅప్ప, వార్డు కౌన్సిలర్లు సంతోషి భాయి, చందులాల్, రాజు నాయక్ గార్లను కూడా హిందూ వాహిని ప్రతినిధులు కలిసి ఆహ్వానించారు. ఇక ఈ శోభాయాత్రకు సంబంధించి మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులుని కూడా ప్రత్యేకంగా కలిసి కార్యక్రమానికి విచ్చేయాలని హిందూ వాహిని సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో హిందూ వాహిని సభ్యులు చెట్ల వెంకటేష్, క్యామ మహేష్, సల్లా మహేష్, చింతకుంట రాఘవేందర్, కమలాజీ శ్రీనివాస్ చారి, గుండు అశోక్, గంద్రాతీ శివశంకర్, మంగా విజయ్, పసులోటి శ్రావణ్, గుడాల రమేష్, అల్లాడి శ్రీను, మ్యాడమోని మధు, రామకృష్ణ, దేవేందర్, అశోక్, తరుణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించనున్న ఈ శోభాయాత్రను భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించేందుకు నిర్వాహకులు సన్నాహాలు చేస్తున్నారు.


# పేదలరోగ్యానికి అండగా ప్రభుత్వం, సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే శ్రీగణేష్




హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మార్చ్ 20:-కంటోన్మెంట్ నియోజకవర్గంలో పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం అండగా నిలుస్తోందని మరోసారి స్పష్టమైంది. శుక్రవారం పికెట్‌లోని తన క్యాంపు కార్యాలయంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్, రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. నియోజకవర్గానికి చెందిన మొత్తం 62 కుటుంబాలకు వైద్య సహాయం కోసం ఆర్థిక సాయం అందించబడగా, ఎమ్మెల్యే స్వయంగా కుటుంబ సభ్యులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడిన ఆయన, పేద ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటం ప్రభుత్వ ప్రధాన బాధ్యతగా కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిపుణులైన వైద్యులు అందుబాటులో ఉన్నారని, అక్కడే మెరుగైన చికిత్స పొందాలని సూచించారు. అవసరం లేకుండా కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లి ఆర్థిక భారం మోసుకోవద్దని హెచ్చరించారు. పేద కుటుంబాలకు ఆర్థికంగా తోడ్పడే ఈ జవీ=ఖీ సహాయం వారికి పెద్ద ఊరటనిస్తుందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవలు కొనసాగుతాయని ఎమ్మెల్యే శ్రీగణేష్ హామీ ఇచ్చారు.

# ఈటల రాజేందర్‌కు ఘన సత్కారం పుట్టినరోజు వేడుకల్లో బీజేపీ నాయకుల సందడి

**– పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి**





(హైదరాబాద్ ఎస్టేట్ (ప్రతినిధి) మార్చ్ 20:- మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పుట్టినరోజు సందర్భంగా బి.ఎన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి. ఆయనను కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బీజేపీ పార్టీకి చెందిన పలువురు ప్రముఖ నాయకులు పాల్గొని ఈటల రాజేందర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర చేనేత మోర్చా కన్వీనర్ రఘురాం నేత, ఎల్బీనగర్ అసెంబ్లీ కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్, బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రావు, వనస్థలిపురం డివిజన్ అధ్యక్షులు క్రాంతి గౌడ్, రంగారెడ్డి అర్బన్ జిల్లా కౌన్సిల్ మెంబర్ శ్రీధర్ రావు, ఓబీసీ మోర్చా అధ్యక్షులు మహేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షులు జైపాల్ రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ కాంతారావు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా సీనియర్ నాయకులు శంకరయ్య గౌడ్, రవిశంకర్, సుధీర్, వెంకట్ రెడ్డి, చిన్న యాదవ్, ప్రభాకర్ యాదవ్, శంకరన్న, మధుసూదన్ రెడ్డి, కిషోర్ కుమార్, బీజేవైఎం అధ్యక్షులు సురేష్ కుమార్, భార్గవ్ తేజ, ఎస్సీ మోర్చా కార్యదర్శి దుర్గాప్రసాద్, నాయకులు యాచన్ రెడ్డి, దాగూర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగి, నాయకులు ఈటల రాజేందర్ ప్రజాసేవ మరింత కొనసాగాలని ఆకాంక్షించారు.

# యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ జక్కిడి శివ చరణ్ రెడ్డి అరెస్ట్

(హైదరాబాద్ ఎస్టేట్ (ప్రతినిధి) మార్చ్ 20:-ఎల్ బి నగర్ లో యువజన కాంగ్రెస్ డ్రగ్స్ టెస్ట్ వైట్ ఛాలెంజ్ విషయంలో తీవ్ర ఉద్రిక్తబుధవారం యువజన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపు మేర ఎల్ బి నగర్ అంబేద్కర్ విగ్రహ కూడలిలో డ్రగ్స్ టెస్ట్ కు సిద్ధమైన ఎల్ బి నగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ జక్కిడి శివ చరణ్ రెడ్డి మాట్లాడుతూ నేను నా కుటుంబం సభ్యులతో డ్రగ్స్ టెస్ట్ కు వస్తే ఎల్ బి నగర్ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి బయపడి తన గంజాయి బ్యాచ్ తో వచ్చి టెస్ట్ లు ఇవ్వకుండా బి ఆర్ ఎస్ నాయకులు తమ చిత్త శుద్ధి నిరూపించుకోకుండా గొడవలు సృష్టించి సమస్య ను పక్క దారి పట్టించాలనుకోవడం సిగ్గు చేటు అని అన్నారు. శాంతి యుతంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు టెస్ట్ లు ఇస్తుంటే కావాలని గొడవ చేయడం ఏమిటి అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి తన అనుచరులు డ్రగ్స్ టెస్ట్ చేపించుకొని వైట్ చాలంజ్ కు కట్టిబడి ఉండాలి అని అన్నారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు ఈగల్ టీమ్ ఏర్పాటు చేసి తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రముగా చూడాలి అనుకుంటే బి ఆర్ ఎస్ నాయకులు మాత్రం డ్రగ్స్ ను ప్రొచ్చహిస్తూ తెలంగాణను బదనాం చేయాలి అనుకుంటే యూత్ కాంగ్రెస్ అడుగు అడుగున అడ్డుకుంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమములో టి పి సి సి ప్రతినిధి శ్రీ జక్కిడి ప్రభాకర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రం శ్యామ్ చరణ్ రెడ్డి, యరల రామ్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల జైపాల్ రెడ్డి, బుద్ద సత్యనారాయణ, అశోక్ గౌడ్,
డివిజన్ అధ్యక్షులు చెన్నగోని రవీందర్ గౌడ్ మరియు కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు
మహిళా సోదరిమణులు
యువజన కాంగ్రెస్ కార్యకర్తలు
భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆరోగ్య శిబిరాన్ని సర్పంచ్ మానస వినయ్ చేతుల మీదుగా ప్రారంభం

**– మంచాలలో మెగా ఆరోగ్య శిబిరం, గ్రామ ప్రజలకు ఉచిత వైద్య సేవల వర్షం**

**– ప్రజపాలన, ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల ఆరోగ్య కార్యక్రమం ఘన ప్రారంభం**





(హైదరాబాద్ ఎస్టేట్ (ప్రతినిధి) మార్చ్ 20:-రంగారెడ్డి జిల్లా మంచాల మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా మెగా ఆరోగ్య శిబిరం ఘనంగా ప్రారంభమైంది. ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ మానస వినయ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించగా, ముఖ్య అతిథులుగా డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ లక్ష్మి ప్రసన్న, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ శ్రవణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లింగం, మాజీ ఎంపీటీసీ నరేందర్ రెడ్డి, ఎమ్మార్వో ప్రసాదరావు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. శిబిరంలో నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ ప్రియాంక, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సుదీర్ బాబు, సాధారణ వైద్య నిపుణులు డాక్టర్ పవన్ కుమార్, ఎముకల వైద్య నిపుణురాలు డాక్టర్ సౌమ్య, ప్రసూతి-స్త్రీ రోగ నిపుణురాలు డాక్టర్ మమతా రెడ్డి, దంత వైద్య నిపుణుడు డాక్టర్ రాజేష్ తదితరులు పాల్గొని గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా అవసరమైన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆరోగ్య సిబ్బంది, ఎంఫిహెచ్ఎస్, ఎంఫిహెచ్, ఎల్టీలు, నర్సింగ్ సిబ్బంది, ఫార్మసిస్టులు మరియు ఆశా కార్యకర్తలు శిబిరం నిర్వహణలో కీలక పాత్ర పోషించారు. గ్రామ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఈ ఆరోగ్య శిబిరం ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు.

# చింతమడకలో శ్రీరామ నవమి వైభవం.. కేసీఆర్‌కు ప్రత్యేక ఆహ్వానం



(హైదరాబాద్ ఎస్టేట్ (ప్రతినిధి) మార్చ్ 20:-సిద్దిపేట జిల్లా రూరల్ మండలంలోని కేసీఆర్ స్వగ్రామం చింతమడకలో ఈ నెల 25, 27 తేదీల్లో అత్యంత వైభవంగా నిర్వహించనున్న శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి నూతన ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం మరియు శ్రీరామ నవమి వేడుకలకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుని ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా ఆహ్వానించారు. ఈ పుణ్య కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో, సాంప్రదాయబద్ధంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, హోమాలు, కల్యాణోత్సవం, అన్న దాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పరిసర గ్రామాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు హాజరవుతారని అంచనా వేస్తున్నారు. ఈ మేరకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్వకుంట్ల వంశీధర్ రావు ఆధ్వర్యంలో ఆలయ కమిటీ ప్రతినిధులు ఎర్రవెల్లిలోని కేసీఆర్ నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలుసుకుని ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి తప్పక విచ్చేసి ఆశీర్వదించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామ గౌడ్, పెండల గణేష్, బైరి నర్సింహా రెడ్డి, వాతం శివ, పడకండి విశ్వనాథం, ఎల్లప్పగారి పోచయ్య తదితరులు పాల్గొన్నారు.
గ్రామంలో జరిగే
ఈ మహోత్సవం
విజయవంతం కావాలని
గ్రామస్తులు, భక్తులు ఆకాంక్షిస్తున్నారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక

# తెలంగాణలో మరో కొత్త పథకం – కుటుంబానికి రూ.5 లక్షల సాయం

హైదరాబాద్ :ఒక కుటుంబంలో ఆదాయం తెచ్చే వ్యక్తి దురదృష్టవశాత్తు అకాల మరణం చెందితే ఆ కుటుంబసభ్యులు పడే మానసిక వేదన ఒకటైతే, వాళ్లు ఎదుర్కొనే విపత్తు మరొకటి. ఒక్క ఘటనతో ఆ కుటుంబం రోడ్డున పడుతుంది. పిల్లలకు పోషించేందుకు ఇబ్బందికర పరిస్థితి ఏర్పడుతుంది. ఆ భయం, అభద్రతా భావం ఏ ఒక్క కుటుంబానికి ఉండకూడదనే సదుద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఓ వినూత్న పథక నికి శ్రీకారం చుట్టింది ఆ పథకం ద్వారా అర్హు లైన కుటుంబానికి రూ.5 లక్షల జీవితబీమా సౌకరా ్యన్ని కల్పిస్తోంది. అసలేంటి ఈ పథకం ప్రయోజనాలేంటి అనే విషయా లను ఇప్పుడు తెలుసుకుందాం.1.15 కోట్ల కుట ంబాలకు ప్రయోజనం : ఎంతోమంది పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రయోజనం చేకూర్చే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి శ్రీకారం చుట్టింది. ఈ స్కీమ్ ద్వారా రాష్ట్రంలోని 1.15 కోట్ల కుటుంబాలకు ప్రయోజనం చేకూరనుంది. కుటుంబానికి రూ.5లక్షల జీవిత బీమాను కల్పిస్తోంది. ఈ మేరకు శాసనసభలో బడ్జెట్? ప్రవేశపెట్టిన సందర్భంగా ఈ పథకం గురించి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కీలక ప్రకటన చేశారు. ఈ స్కీమ్?కు రూ.4000 వేల కోట్లను కేటాయిస్తున్నట్లుగా ఆయన పేర్కొన్నారు. ఈ



పథకం 2026 జూన్? 2వ తేదీ నుంచి అమల్లోకి వస్తుందని భట్టి విక్రమార్క తెలిపారు."కుటుంబంలో ఆదాయం తెచ్చే వ్యక్తి దుందృష్టవశాత్తు అకస్మాత్తుగా దూరమైతే ఆ ఫ్యామిలీ రోడ్డున పడుతుంది. ఆ భయం, అభద్రతా భావం ఏ ఒక్క తెలంగాణ బిడ్డకు ఉండకూడదన్నదే మా ప్రభుత్వ సంకల్పం. సామాజిక అంతరాలతో సంబంధం లేకుండా పేద, మధ్యతరగతి ధనిక అని తేడా చూడకుండా రాష్ట్రంలో 1.15 కోట్ల క్న్టుటంబాలకు ప్రతి కుటుంబానికి ఐదు లక్షల బీమా అందించే విధంగా 2026 జూన్? 2 నుంచి ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని నూతనంగా ప్రవేశపెడుతున్నాం. ఈ పథకం ద్వారా ఆయా కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతుంది. ప్రపంచంలో ఏ అభివృద్ధి చెందిన దేశానికి సాధ్యం కాని రీతిలో ఈ పథకాన్ని ప్రవేశపెడుతున్నాం"–భట్టి విక్రమార్క, ఉపముఖ్యమంత్రిపలు పథకాలకు బడ్జెట్‌లో కేటాయింపులు ఇలా : తెలంగాణ వార్షిక బడ్జెట్‌ను ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శాసనసభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా పలు పథకాలకు కేటాయింపులు చేసినట్లుగా వివరించారు. రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల పథకానికి రూ.50,713 కోట్లను కేటాయించినట్లుగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రైతులకు పెట్టుబడిసాయం అందించే ఉద్దేశంతో అమలు చేస్తున్న రైతుభరోసాకు పథకానికి ఈ బడ్జెట్?లో రూ.14,861 నిధులు కేటాయించినట్లు వివరించారు. చేయూత పథకంగాను రూ.14,861 కోట్లు, ఇందిరమ్మ ఇళ్లు రూ.5,500 కోట్లు, మహాలక్ష్మి పథకానికి రూ.4,305 కోట్లు కేటాయింపులు చేశామన్నారు. వ్యవసాయ ఉత్పత్తులకు బోనస్ – రూ.3,500 కోట్ల ప్రకటించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.1,143 కోట్లను కేటాయించారు. మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ కింద రూ.723 కోట్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు రూ.600 కోట్లు, విద్యుత్ రాయితీ రూ.14 వేల కోట్లను కేటాయించినట్లుగా భట్టి విక్రమార్క తెలిపారు. కల్యాణలక్ష్మి పథకం రూ.3,683 కోట్లు కేటాయించినట్లుగా పేర్కొన్నారు. యంగ్ ఇండియా స్కూళ్లు – రూ.5 వేల కోట్లుఅలాగే 2026–27 అకడమిక్ ఇయర్? నుంచి ప్రీ–ప్రైమరీ నుంచి ఇంటర్? వరకు చదువుతున్న విద్యార్థులకు బ్రేక్?ఫాస్ట్? పథకాన్ని ప్రభుత్వం ప్రకటించింది. ఈ పథకం ద్వారా నాణ్యమైన పోషకాలతో కూడిన అల్పాహారాన్ని అందిస్తారు. అయితే ఈ బ్రేక్?ఫాస్ట్?లో ప్రతి విద్యార్థికి వారానికి మూడు రోజులు పాలు, మిగతా 3 రోజులు రాగిమాల్ట్? అందించనున్నారు. విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ వినూత్న పథకాన్ని అమలుచేయనున్నట్లుగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# విద్యార్థులకు గుడ్ న్యూస్ చెప్పిన తెలంగాణ సర్కార్



హైదరాబాద్, మార్చి 20: విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్రంలోని ప్రీ ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థుల వరకు అందరికి బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని అందిస్తామని ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. అలాగే ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని తీసుకుని వస్తున్నామన్నారు. ఈ పథకాలను 2026–27 విద్యా సంవత్సరం నుంచి అమలు చేయనునట్లు వివరించారు.శుక్రవారం తెలంగాణ అసెంబ్లీలో ఈ ఏడాది వార్షిక బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన ఈ ప్రకటన చేశారు. దివ్యాంగ, శారీరక వైకల్య విద్యార్థులకు రెట్రో ఫిట్టెడ్ మోటరైజ్‌డ్ వాహనాల పంపిణీ చేస్తామని తెలిపారు. సంక్షేమ స్కూళ్లలో వసతుల మెరుగుకు చర్యలు చేపడతామన్నారు. అందుకోసం రూ.100 కోట్ల నిధులు కేటాయిస్తున్నట్లు చెప్పారు.రాష్ట్రంలోని 57 పాలిటెక్నిక్ కాలేజీ లను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్స్‌గా అప్‌గ్రేడ్ చేస్తామన్నారు. ఈ విద్యా సంవత్సరం నుంచి పాలి టెక్నిక్ కాలేజీల్లో 15 కొత్త కోర్సులు ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించారు. స్కిల్ యూని వర్సిటీని శాఖ పరిధిలోకి తీసుకు వస్తున్న ట్లు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.

# గద్దర్ అవార్డుల వేడుకలో అడుగడుగునా గందరగోళం

హైదరాబాద్ :: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రదానం చేసే గద్దర్ అవార్డుల వేడుకపై సామా జిక మాధ్యమాల్లో తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఎఫ్‌డీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలను ముంబయికి చెందిన ఓ ఈవెంట్ ఆర్గనైజేషన్‌కు అప్పగించారు. అయితే ఆ ఈవెంట్ నిర్వాహ కుల సమన్వయ లోపం, సినీ ప్రముఖులు, అతిథులను గుర్తించకపోవడంతో పలువురు సినీ ప్రముఖులు అసహనం వ్యక్తం చేశారు. విజయేంద్రప్రసాద్‌ను గుర్తించని నిర్వాహకులు : వేడుకకు అతిథిగా హాజరైన బాహుబలి రచయిత, రాజ్యసభ సభ్యుడు విజయేంద్ర ప్రసాద్‌ను అడ్డగించి వివరాలు పేరు ఆరా తీసిన నిర్వాహకులు వేదిక ప్రాంగణంలో వెనుక సీట్లో కూర్చోపెట్టడంపై అవచ్చిన ప్రముఖులను గుర్తించడంలో నిర్వా సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది. నిర్వాహకుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ విజయేంద్రప్రసాద్ వేడుకను సమాచారం.ఆర్ నారాయణమూర్తిని పాస్ అడిగారు : అలాగే కాంతారావు అవార్డు విజేత పీపుల్స్ స్టార్ ఆర్. నారాయణమూర్తికి సైతం ఇదే అనుభవం ఎదురైంది. వేడుకకు హాజరయ్యే క్రమంలో మీడియా పాయింట్ వద్ద ఆయన్ని నిలిపివేసిన నిర్వాహకులు పేరు, పాస్, ఇతర వివరాలు ఆరా తీయడంపై నారాయణమూర్తి కూడా అసహనం వ్యక్తం చేశారు.



ఇంత పెద్ద ఈవెంట్లో అవార్డు తీసుకునే వారితో ఇలా ప్రవర్తిస్తారా అన్ని సోషల్ మీడియాలో ట్రోల్ జరుగుతోంది.అతిథులకు కుర్చీలెక్కడ? : వచ్చిన ప్రముఖులను గుర్తించడంలో నిర్వాహకులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోలేదు. ఎఫ్‌డీసీ సైతం ఈవెంట్ తమది కాదన్నట్లుగా వ్యవహరించిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆహుతులను, అవార్డు గ్రహీతలను గుర్తించి వారిని జాగ్రత్తగా తీసుకెళ్లి కేటాయించిన సీట్లలో కూర్చోబెట్టాలి. కానీ అలా జరగలేదు. ముంబయి నిర్వాహకులకు మన నటులు, వారి ప్రాధాన్యత తెలియక వారిని సరిగా పట్టించుకోలేదని విమర్శలు వస్తున్నాయి.ప్రముఖులను గుర్తించడంలో సమస్యలే కాదు చాలా మంది అవార్డు విజేతలు, అతిథులకు లోపలికి వెళ్లాక ఎక్కడ కూర్చోవాలో తెలియక తికమక పడ్డారు. తమకు కేటాయించిన సీట్ల గురించి అడిగితే సరిగా సమాధానమే లేదు. అప్పటికప్పుడు సీటింగ్ అరేంజ్ మెంట్ చేయడం కనిపించింది. మరికొందరికి కుర్చీలు లేకపోవడంతో చాలాసేపు నిల్చొనే వేడుకలను వీక్షించాల్సిన పరిస్థితి ఎదురైంది. రాష్ట్రప్రభుత్వం ఇంత ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని కొందరు తమ నిర్లక్ష్యంతో ఆహుతులను ఇబ్బంది పడేలా చేశారు.టాలీవుడ్, బాలీవుడ్ సహా ఎంతో మంది అగ్ర తారాగణం హాజరైన గద్దర్ అవార్డుల వేడుకను పకడ్బందీగా నిర్వహించాల్సిన ఎఫ్?డీసీ ముంబయికి చెందిన సంస్థకు బాధ్యతలు అప్పగించడం, అందులో తెలుగువాళ్లు ఎవరూ లేకపోవడంతో గద్దర్ అవార్డుల వేడుకల్లో అడుగడుగునా గందరగోళం నెలకొంది.

# 'ఎంజాయ్ చేద్దామంటే డబ్బుల్లేవ్ మరి' – జల్సాల కోసం చైన్ స్నాచింగ్ చేస్తున్న విద్యార్థులు

కరీంనగర్ : బ్రాండెడ్ దుస్తులు వేసుకోవడం, ఖరీదైన కార ్లలో తిరగడం, గర్ల్‌ఫ్రెండ్ అడిగిందల్లా కొని వ్వడం, ఇక పబ్‌లు, పార్టీలు. ఇదే నేటికాలం యువకుల జీవనశైలిగా మారింది. వ్యవ సాయం, కూలీపనులు చేసుకునే మధ్యతరగతి కుటుంబాల నుంచి వచ్చిన వీళ్లకు ఇంత ఆడంబర జీవనానికి డబ్బులు ఎక్కడి నుంచి వస్తున్నాయి ఖరీదైన గాడ్జెట్స్ ఎలా కొనుగోలు చేస్తున్నారుల రోజు మార్చి రోజూ మద్యం తాగే ందుకు డబ్బులు ఎక్కడివి? అలాగని ఖర్చుల కోసం కష్టపడి పనిచేయరు. మరి వీరి జల్సా లకు డబ్బులు ఎక్కడి నుంచి వస్తున్నాయన్న సందేహం వేయక మానదు.వారంతా కళాశాల విద్యార్థులే. వసతి గృహంలో ఏర్పడిన పరిచయ ంతో ఒక్కటయ్యారు. తల్లిదండ్రులు కష్టపడి డబ్బులు కట్టి, చదువుకోమని పంపిస్తే బలాదూ ర్గా తిరుగుతూ జల్సాలకు అలవాటుపడ్డారు. అద్దె కార్లలో షికార్లు చేస్తూ చిన్న యాక్సిడెంట్ చేశారు. పాడైపోయిన కారుకు డబ్బులు కట్టేందుకు మరి వారు ఏం చేశారు జల్సాలకు కావల్సిన డబ్బుల కోసం ఎలాంటి పనికి పాల్పడ్డారు కాలేజీకి వెళ్లాల్సిన విద్యార్థులు పోలీసుస్టేషన్ మెట్లు ఎందుకు ఎక్కారో తెలుసుకుందాం.పోలీసులు షాక్ : జల్సాలకు అలవాటుపడి చోరీలకు పాల్పడుతున్న ఐదుగురు యువకుల ముఠాను కరీంనగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే వీరంతా కళాశాలకు వెళ్లే విద్యార్థులేనని తెలిసి పోలీసులే ఆశ్చర్య పోయారు. ఇంత చిన్న వయసులోనే నేరాల బాట పట్టడం చూసి ఆందోళన వ్యక్తం చేశారు.




సినీఫక్కీలో వారు చేసిన నేరం చూసి అవాక్కయ్యారు."వీళ్లు పక్కాగా ప్లాన్ ప్రకారం చైన్ స్నాచింగ్ చేస్తున్నారు. సాధారణంగా రోడ్డుపై వెళ్లేవారి ఆభరణాలు కనిపిస్తే ఆకస్మికంగా వచ్చి, కొట్టేసి వెళ్లిపోతారు. కానీ, మేము ఈ నిందితుల్లో గుర్తించేందంటే వీరు ఒకరినే టార్గెట్ చేసి, రెక్కీ నిర్వహించి దోపిడీలు చేస్తున్నట్లు గుర్తించాం. వీళ్లు ఒక కారును అద్దెకు తీసుకుంటారు. కారంపొడి తీసుకుని వారి టార్గెట్ పీపుల్ కళ్లల్లో కారం కొడుతున్నారు. ఇలా చేయడం వల్ల బాధితులు ఏమీ చూడలేకపోతున్నారు. దాంతో సులభంగా వీరు ఆభరణాలతో ఉడాయిస్తున్నారు" – గౌస్ ఆలం, కరీంనగర్ సీపీకళ్లల్లో కారం కొట్టి : గన్నేరువరం మండలం గుండ్లపల్లికి చెందిన తమ్మనవేని కొమురయ్య ఆర్‌ఎమ్‌పీగా పనిచేస్తున్నాడు. ఎప్పటిలాగే క్లినిక్ మూసివేసి బైక్‌పై ఇంటికి వెళ్తున్న సమయంలో తిమ్మాపూరు మండలం నేదునూరు శివారులో ఐదుగురు యువకులు అతణ్ని అడ్డగించారు. అతడి కళ్లల్లో కారం కొట్టి మెడలో ఉన్న 10 తులాల బంగారు గొలుసు లాక్కెళ్లడం స్థానికంగా సంచలనం సృష్టించింది. దీంతో ఈ కేసును సీరియస్‌గా తీసుకున్న పోలీసులు వాహన తనిఖీలు చేపట్టగా నిందితులు దొరికిపో యారు. "దర్యాప్తులో భాగంగా విద్యార్థులైన యువకులు ఎందుకిలా చేస్తున్నారని తెలుసు న్నాం. వారు లగ్జరీ లైఫ్, కార్లలో తిరిగి ఎంజా య్? చేసేందుకు అలవాటుపడ్డారు. అందరూ 19 నుంచి 20 ఏళ్లలోపు వారే. వీరి కుటుం బాలకు ఆర్థిక స్థోమత లేకపోవడంతో ఇలాంటి నేరాలకు పాల్పడుతున్నారు. తల్లిదండ్రులు, గురువుల పర్యవేక్షణ లేకపోవడం కూడా దీనికి కారణం కావచ్చు. వీరికి కౌన్సెలింగ్? ఇస్తాం. పేరెంట్స్?, టీచర్స్? వారి పిల్లలు, విద్యార్థులపై నిరంతరం నిఘా ఉంచాలి. 8 నెలలుగా దాదాపు 55 హాస్టళ్లలో వీటిపై అవగాహన కూడా కల్పిస్తున్నాం" – గౌస్ ఆలం, కరీంనగర్ సీపీ'ప్రత్యేక కౌన్సెలింగ ఇస్తాం' : తల్లిదండ్రులు, కళాశాల యాజమా న్యం పర్యవేక్షణ లేకపోవడం వల్లే విద్యార్థులు తప్పుదోవపడుతున్నారని పోలీసులు హెచ్చరిం చారు. ఇకపై వసతి గృహాలపై ప్రత్యేక నిఘా పెడతామని కరీంనగర్ సీపీ సూచించారు. పిల్లల ప్రవర్తనలో మార్పులు వచ్చినా, స్థోమతకు మించి జల్సాలకు పాల్పడుతున్నా అప్రమత్తం అవ్వాలి. వారికి నచ్చజెప్పినా మాట వినకపోతే తక్షణం పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. తాము ప్రత్యేక కౌన్సెలింగ్ ద్వారా వారిని సరిదిద్దుతామన్నారు.

# కల్తీ చేస్తే కఠిన చర్యలు.

హైదరాబాద్: నగరంలో ఆహార కల్తీపై కట్టుదిట్టమైన చర్యలకు పోలీసులు శ్రీకారం చుటా ్టరు. హైదరాబాద్ ఫుడ్ అడల్ట్రేషన్ సర్వైలెన్స్ టీమ్)ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ డీసీపీ గైక్వాడ్ వైభవ్.. మాట్లాడుతూ కీలక విషయాలు వెల్లడించారు.ఈ ప్రత్యేక బృందలో టాస్క్ ఫోర్స్ పోలీసులు, లా అండ్ ఆర్డర్ సిబ్బంది కలిసి సుమారు 32 మంది సభ్యులు ఉంటారని గైక్వాడ్ వైభవ్ తెలిపారు. వీరు జీహెచ్‌ఎంసీ ఫుడ్ ఇన్స్పెక్టర్లతో కలిసి నగరవ్యాప్తంగా జాయింట్ రైడ్స్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో ఆహార పదార్థాల్లో కల్తీ ఎక్కువగా జరుగుతోందని.. ముఖ్యంగా పాలు, నాన్–వెజ్ కల్తీ చేస్తున్నారని ఆయన వెల్లడించారు. ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారుతున్న ఈ సమస్యను అరికట్టేందుకు కఠిన చర్యలు



తప్పవని స్పష్టం చేశారు.కల్తీ ఆహార పదార్థాలను తయారు చేసి విక్రయించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, పదే పదే ఇలాంటి కార్యకలాపాల్లో పట్టుబడితే పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. అంతేకాకుండా, కల్తీ ఆహారం విక్రయించే దుకాణాలను సీజ్ చేసే చర్యలూ చేపడతామని తెలిపారు. కల్తీ ఆహార పదార్థాల గురించి సమాచారం ఉంటే వెంటనే అందించవచ్చని నగర ప్రజలకు సూచించారు.

# మోసపూరిత బడ్జెట్..50 రోజుల్లో రూ.65 వేల కోట్ల రిసిప్ట్‌పై అనుమానాలు

హైదరాబాద్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ( ) మోసపూరితంగా ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్‌కుమార్‌ఆరోపించారు. శుక్రవారం అసెంబ్లీ ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడీలా ఉందని విమర్శించారు.2025––26 ఆర్థిక సంవత్సరంలో రూ.2,29,720 కోట్ల రెవెన్యూ సంపాదిస్తామని గత బడ్జెట్లో ప్రభుత్వం ప్రకటించి కేవలం రూ.2,03,000 కోట్లు మాత్రమే ఆదాయం వచ్చిందని ఈ బడ్జెట్లో పేర్కొన్నారని తెలిపారు.



కాగ్ ( ) నివేదిక ప్రకారం జనవరి 2026 వరకు ప్రభుత్వం రెవెన్యూ ఆదాయం కేవలం రూ.1,38,371 కోట్లు మాత్రమే వచ్చిందని వెల్లడించిందని వివరించారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం రూ.2,03,000 కోట్లు సాధిం చాలంటే, జనవరి 2026 నుండి ఇప్పటివరకు అంటే 50 రోజుల్లో రూ.65 వేల కోట్ల రెవెన్యూ రిసెప్ట్ వచ్చాయని మంత్రి ప్రకటించడంపై అనుమానాలు వ్యక్తం చేశారు. ఇదెలా సాధ్యమై ందని దాసోజు శ్రవణ్ కుమార్ ప్రశ్నించారు. భట్టి విక్రమార్క వద్ద ఏదైనా అల్లావుద్దీన్ అద్భుత దీపమేదైనా ఉందా ? ఉంటే తమకు కూడా ఇవ్వాలని, పేద వర్గాలైన బీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు ఆ డబ్బు పంచి పెడుతామని పేర్కొన్నారు. ప్రభుత్వం తప్పుడు లెక్కలపై సమా దానం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

# కరువు నేలకు కాళేశ్వరం జలాలు

రాజాపేట, మార్చి 20 : తెలంగాణలో కరువు నేల తడపాలని తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అపర భగీరథుడిలా ముందు చూపుతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా మండు వేసవిలో వాగులు వంకలు సైతం పొంగిపొర్లుతున్నాయి. కేసీఆర్ విజన్ తోనే నేడు కరువు నేలను కాళేశ్వరం జలాలు ముద్దాడుతున్నాయి. కాళేశ్వరం 15 ప్యాకేజీ ద్వారా



గంధమల్ల చెరువులో నుండి గోదావరి జలాలు విడుదల చేయడంతో రాజాపేట మండలంలోని పొట్టిమర్రి వాగు బిరబిరా పారుతుంది. ౧రాజాపేట, యాదగిరిగుట్ట, మోత్కూరు, గుండాల, తుంగతుర్తి, ఆత్మకూరు మండలాలలో ఉన్న చెరువులు, కుంటలు నిండి కళకళలాడనున్నాయి.

# మెడికల్ పీజీ సీట్ల భర్తీపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన యాజమాన్యాలు

ఢిల్లీ, మార్చి 20 : తెలుగు రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న మెడికల్ పీజీ సీట్ల భర్తీ వ్యవహారంపై సుప్రీంకోర్టును వైద్య విద్య కళాశాల యాజమాన్యాలు ఆశ్రయించాయి. ఫిబ్రవరి 28వ తేదీతో కౌన్సెలింగ్ ముగిసిందని తెలిపాయి. ఆ తేదీకి ఆంధ్రప్రదేశ్‌లో 246 సీట్లు, తెలంగాణలో 377 పీజీ సీట్లు భర్తీ కాలేదని న్యాయస్థానం దృష్టికి కాలేజీ యాజమాన్యాలు తీసుకువచ్చాయి. వీటిలో ఏపీలో సుమారు 45 కన్వీనర్ కోటా సీట్లు కూడా ఉన్నాయని జస్టిస్ పీఎస్ నర్సింహా, జస్టిస్ అలోక్ అరాథే ధర్మాసనం దృష్టికి



యాజమాన్యాల తరపు న్యాయవాదులు తీసుకవచ్చారు. కాలేజీల్లో చేరేందుకు విద్యార్థులు సిద్ధంగా ఉన్నారని, కానీ... గడువు ముగియడంతో కౌన్సెలింగ్ ముగించారని యాజమాన్యాలు ప్రస్తావించాయి.గడువు పెంచాలని ఫిబ్రవరి 28వ తేదీకి ముందే జాతీయ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ)కి సంబంధిత యూనివర్సిటీలు, కాలేజీలు విజ్ఞప్తి చేశాయి. యాజమాన్యాలు విజ్ఞప్తి చేసినా ఎలాంటి సమాధానం రాలేదని కోర్టుకు న్యాయవాదులు చెప్పారు. ఇదే పరిస్థితి తలెత్తితే కర్ణాటక, మహారాష్ట్రల్లో గడువు పెంచారని, కానీ తెలుగు రాష్ట్రాల్లోని ప్రభుత్వాలు మాత్రం గడువు పెంచేందుకు నిరాకరించాయని న్యాయవాదులు తెలిపారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను కోర్టు ముందు న్యాయవాదులు ఉంచారు. వైద్య విద్య కాలేజీలు దాఖలు చేసిన పిటిషన్‌పై సమాధానం చెప్పాలని ధర్మాసనం తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలను ఆదేశించింది. ఎన్ఎంసీకి పిటిషన్ కాపీలు అందజేయాలని పిటిషనర్ తరపు న్యాయవాది సుప్రీంకోర్టుకి చెప్పారు. అయితే, ఈ కేసు పూర్తి స్థాయి విచారణ సోమవారం (23న) చేపడతామని జస్టిస్ పీఎస్ నర్సింహా ధర్మాసనం తెలిపింది.

RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

హైదరాబాద్ ఎస్టేట్

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

తెలుగు దిన పత్రిక

## ఆస్కార్' రేంజ్‌లో అవినాశ్ ప్రెస్‌మీట్.. బీటెక్ రవి సెటైర్లు



**కడప, మార్చి 20 :** కడప ఎంపీ అవినాశ్‌రెడ్డిపై పులివెందుల తెలుగుదేశం ఇన్‌చార్జ్ బీటెక్ రవి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అవినాశ్‌రెడ్డి ప్రెస్‌మీట్ చూస్తే ఆస్కార్ అవార్డు ఇచ్చే రేంజ్‌లో ఉందని ఎద్దేవా చేశారు. శుక్రవారం కడప జిల్లాలోని టీడీపీ కార్యాలయంలో బీటెక్ రవి మీడి యాతో మాట్లాడారు. మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసు గురించి అవినాశ్‌రెడ్డి మాట్లాడటం విడ్డూరంగా ఉందని దెప్పిపొడిచారు. వివేకా కుమార్తె సునీత సీఎం చంద్రబాబుకు సహకరిస్తుందని అవినాశ్‌రెడ్డి చెప్పడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. విడ్డూరంగా అవినాశ్ మాటలు.సునీతకు రాజకీయ కోరిక ఉంటే అవినాశ్‌రెడ్డి కడప ఎంపీ కాలేరని.. బీటెక్ రవి చెప్పుకొచ్చారు. వివేకా హత్య కేసు గురించి అవినాశ్ చెబుతున్న మాటలు విడ్డూరంగా ఉన్నాయని సెటైర్లు గుప్పించారు. 'స్పాట్ పెట్టింది మీరు.. స్పాట్‌కు పోయింది మీరు..స్పాట్లో దగ్గరుండి సాక్ష్యాధారాలను క్లీన్ చేయిచ్చిందే అవినాశ్‌రెడ్డి' అని ఆరోపించారు. వివేకా కేసులో అవినాశ్‌రెడ్డి శిక్ష తప్పించుకోలేరని బీటెక్ రవి పేర్కొన్నారు.

# 'హిందూ ధర్మ రక్ష' అంటూ ప్రకటనలు హాస్యాస్పదం.. జగన్‌పై మంత్రి ఫైర్

**అమరావతి, మార్చి 20:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి కొలుసు పార్థసారథి() తీవ్ర విమర్శలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. 'హిందూ ధర్మాన్ని భక్షించే వారే 'హిందూ ధర్మ రక్ష' అని సాక్షి పత్రికలో ప్రకటనలు ఇవ్వడం హాస్యాస్పదం' అని వ్యాఖ్యానించారు. పండుగల సమయంలో ప్రజలందరికీ మేలు జరగాలని కోరుకోకుండా.. కేవలం జగన్ బాగుండాలని మాత్రమే కోరుకోవడమే వైసీపీ నైజమని ఆరోపించారు. గత ఐదేళ్లలో హిందూ సంప్రదాయాలను గౌరవించిన దాఖలాలు లేవని, కల్తీ నెయ్యితో లడ్డూ తయారీ ద్వారా భక్తుల మనోభావాలను దెబ్బతీశారని మంత్రి ఆరోపించారు.జగన్ ఆలయాలకు వెళ్లకుండా ఇంట్లోనే సెట్టింగ్‌లు వేసి పూజలు చేస్తున్నట్లు నటించడం అలవాటుగా మారిందని మంత్రి విమర్శించారు. అబ్దుల్ కలాం వంటి మహానుభావులు సంప్రదాయాలను గౌరవించి డిక్లరేషన్ ఇచ్చారని.. కానీ జగన్ ఎప్పుడూ ఆ పని చేయలేదన్నారు. విద్యార్థుల భవిష్యత్తు, యువత ఉపాధి విషయంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని మండిపడ్డారు. వైసీపీ హయాంలో గ్రాడ్యుయేట్ నిరుద్యోగం 24 శాతానికి చేరి దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందన్నారు.గత 20 నెలల్లో 6,28,347 ఉద్యోగ అవకాశాలు కల్పించి దేశంలోనే ఏపీ రికార్డు సృష్టించిందని మంత్రి అన్నారు. ప్రతి ఉగాదికి జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేశ్ కృషి చేస్తున్నారని చెప్పారు. 2026 ఫిబ్రవరి 28 నుంచి దివ్యాంగులకు సిటీ బస్సులు, పల్లె వెలుగు బస్సుల్లో ఉచితం ప్రయాణం.. ఇతర బస్సుల్లో 50 శాతం రాయితీ అమలు చేస్తున్నామని తెలిపారు. దివ్యాంగుల పెన్షన్‌ను రూ.3,000 నుంచి రూ.6,000కు పెంచిన



ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు.రంజాన్ సందర్భంగా మౌజన్లకు రూ.45 కోట్లు తక్షణమే అకౌంట్లలో విడుదల చేశామని మంత్రి వెల్లడించారు. పోలవరం నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద ఇప్పటివరకు మూడు విడతలుగా 26,149 మందికి రూ.1,943 కోట్లు చెల్లించామని వివరించారు. ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ... అల్లా దయతో అందరి జీవితాల్లో సంతోషాలు వెల్లివిరియాలని మంత్రి పార్థసారథి ఆకాంక్షించారు.

## చంద్రబాబుది పచ్చి మోసం ముష్టి 10 వేల పోస్టులు బిడ్డలకు న్యాయం జరగాలి: వైఎస్ షర్మిల

**అమరావతి, మార్చి 20:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉగాది రోజు జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసింది. మొత్తం 10, 060 పోస్టుల భర్తీకి సిద్ధమైంది. ఆయా శాఖల్లో భర్తీ చేయనున్న పోస్టుల వివరాలను విడుదల చేశారు. ఇకపై ప్రతి ఏటా ఉగాదికి జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ప్రకటించారు. వివిధ నోటిఫికేషన్ల ద్వారా మే 15 నుంచి అక్టోబరు వరకు ఉద్యోగాలు భర్తీచేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పన హామీ నెరవేరుస్తామన్నారు. అయితే ఏపీ ప్రభుత్వం విడుదల చేసిన జాబ్ క్యాలెండర్‌పై ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఘాటుగా స్పందించారు.ఖాళీలు బారెడు.. నోటిఫికేషన్లు చారెడు అన్నట్లుగా ఏపీ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ఉందన్నారు షర్మిల. కొండంత రాగం తీసి కూసంత పాట పాడినట్లుందని ఎద్దేవా చేశారు. నిరుద్యోగ యువతను రెండేళ్లుగా ఊరించి ఉసూరుమనిపించారని విమర్శించారు. రాష్ట్రంలో నిరుద్యోగ బిడ్డలను నమ్మించి నయవంచన చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. జాబ్ క్యాలెండర్ పేరుతో చంద్రబాబు నాయుడు చేసింది పచ్చి మోసమంటూ మండిపడ్డారు. ముష్టి 10 వేల పోస్టులకు జాబ్ క్యాలెండర్ పేరుతో షెడ్యూల్ ఇచ్చి, మాట



నిలబెట్టుకున్నామని, జాబ్ ఫస్ట్ విధానమని గొప్పలు చెప్పడం కూటమి ప్రభుత్వానికి సిగ్గుచేటన్నారు.'ఉద్యోగాల భర్తీ భారీస్థాయి పేరుతో రెండేళ్లుగా ఊదరగొట్టారు. ఆయా శాఖల మంత్రులు వేల సంఖ్యలో నోటిఫికేషన్లని పూటకో మాట చెప్పారు. విద్యాశాఖలో బోధన, బోధనేతర ఖాళీలు 30 వేల ఉద్యోగాల సంగతేంటి ? పోలీస్ శాఖ లో వెంటనే భర్తీ అని చెప్పిన 19,999 ఉద్యోగాలు ఏమైనట్లు ? ఇంజనీరింగ్ విభాగంలో ఖాళీగా ఉన్న 20 వేల పోస్టులు ఎటుపోయినట్లు? పంచాయితీ రాజ్ డిపార్ట్మెంట్లో భర్తీ చేయాల్సిన 26 వేల నియామకాల ప్రస్తావన ఎక్కడ ? మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ పరిధిలో లెక్కకు తీసిన 27 వేల ఖాళీల భర్తీ లేనట్లేనా? రెవిన్యూలో 13 వేలు, వైద్యశాఖలో 26 వేలు, వ్యవసాయ శాఖలో 3 వేల ఖాళీలను వెంటనే నింపుతామని ఇచ్చిన హామీలు బూడిద పాలేనా ' అంటూ షర్మిల ప్రశ్నించారు.'రాష్ట్రంలో 153 విభాగాల పరిధిలో ఖాళీల సంఖ్య అక్షరాల 1.80 లక్షలు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్ల తర్వాత ఇచ్చిన జాబ్ క్యాలెండర్ పోస్టుల సంఖ్య కేవలం 10 వేలు. ఖాళీల్లో ఏటికేటా 20 శాతం చొప్పున భర్తీ చేసినా, రెండేళ్లకు కలిపి కనీసం 50 వేల ఉద్యోగాలనైనా భర్తీ చేయాలి కదా ? నిరుద్యోగుల సంఖ్యలో దేశంలోనే రాష్ట్రం ప్రథమస్థానం. 50 లక్షల మంది నిరుద్యోగులుంటే ఇందులో ప్రభుత్వ ఉద్యోగాలకోసం పుస్తకాలతో పోటీ పడుతున్న వారి సంఖ్య దాదాపు 30 లక్షలు. పదో పరకో పేరుతో జాబ్ క్యాలెండర్ కాదు.. భారీ స్థాయిలో ఖాళీలను భర్తీ చేయాలని కూటమి ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. కోచింగ్ సెంటర్లలో లక్షలు పోసి, ఉన్న ఆస్తులు అమ్ముకుని నోటిఫికేషన్ల కోసం ఎదురు చూస్తున్న బిడ్డలకు న్యాయం జరగాలి. అలాగే అభ్యర్థుల వయోపరిమితి 42 నుంచి 46 ఏళ్లకు పెంచుతామని ప్రతిపక్షంలో ఉండగా ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకోవాలి' అని కోరారు షర్మిల.

## ఏపీ కేంద్రీయ విద్యాలయాల్లో అడ్మిషన్లు.. సీటొస్తే అదృష్టమే, వెంటనే దరఖాస్తు చేస్కోండి

**అమరావతి :**ఆంధ్రప్రదేశ్‌లో కేంద్రీయ విద్యాలయాల్లో(కేవీ) ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ ప్రారంభ మైంది. కేవీల్లో బాలవాటిక(నర్సరీ, యూకేజీ), ఒకటో తరగతిలో చేరితే ఇంటర్ వరకు చదువు కునే అవకాశం ఉంటుంది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 35కుపైగా కేంద్రీయ విద్యాలయాల్లో అడ్మిషన్లకు దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. బాలవాటిక-1, 3, ఒకటో తరగతిలో ప్రవేశాల ప్రక్రియ మొదలైంది.. ఆన్‌లైన్‌లో దరఖాస్తు గడువు ఏప్రిల్ 2 వరకు ఉంది. బాలవాటిక-2, రెండో తరగతి, ఆపై తరగతులకు ఏప్రిల్ 2 నుంచి 8 వరకు ఆఫ్‌లైన్లో దరఖాస్తు చేసుకోవాలి. ఇంటర్‌కు సంబంధించి సీబీఎస్‌ఈ పదో తరగతి ఫలితాలు విడుదలైన 10 రోజుల తర్వాత నుంచి దరఖాస్తులు స్వీకరిస్తారు. 2026 మార్చి 31 నాటికి ఆరేళ్లు నిండినవాళ్లు ఒకటో తరగతిలో అడ్మిషన్లకు అర్హులు. విద్యార్థి బర్త్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, ఫొటో, ఈ-మెయిల్ ఐడీ, మొబైల్ నంబరుతో కేవీఎస్ అధికారిక వెబ్‌సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచిస్తున్నారు. అడ్మిషన్లకు సంబంధించి ప్రత్యేకంగా కేటగిరీలు కూడా ఉంటాయి. ఖమో ఉద్యోగుల పిల్లలు, రక్షణ / పారామిలిటరీ పిల్లలు, స్పోర్ట్స్ ఱ అవార్డు విన్నర్స్ పిల్లలు,




కరోనా వల్ల తల్లిదండ్రుల్ని కోల్పోయిన అనాథ పిల్లలకు అదనపు సీట్లు ఉంటాయి. తప్పుడు సమాచారం ఇస్తే అడ్మిషన్ రద్దు చేస్తారు. అమరావతి ప్రాంతమైన ఉమ్మడి గుంటూరు జిల్లాలోని సత్తెనపల్లి, నల్లపాడు, తెనాలి, బాపట్ల సమీపంలోని సూర్యలంక, ఇర్లపాడు (నాదెండ్ల మండలం)లో కేవీలు ఉన్నాయి. అలాగే వచ్చే అకడమిక్ ఇయర్‌లో పల్నాడు జిల్లా నరసరావపేట, మాచర్లలో నూతన కేవీలు ప్రారంభం కానున్నాయి. ఈ రెండు కేవీల్లో ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు ప్రవేశాలకు ఆఫ్‌లైన్లో దరఖాస్తులు స్వీకరించను న్నారు. అలాగే సత్తెనపల్లి, ఇర్లపాడు కేవీల్లో ఒకటి నుంచి ఐదో తరగతి వరకు రెండు సెక్షన్లు ఉంటాయి. అంతేకాదు పల్నాడు జిల్లా సత్తెనపల్లి కేవీలో ఈ ఏడాది నుంచి ఇంటర్ విద్య కూడా అందుబాటులోకి వచ్చిన సంగతి తెలిసిందే. కేంద్రం ఏపీకి కొత్తగా ఎనిమిది కేంద్రీ య విద్యాలయాలను కేటాయించింది. అనకాపల్లి, ఇర్లపాడు (నాదెండ్ల మండలం)లోఉమ్మడి కృష్ణా జిల్లాలోని నందిగామ, నూజివీ డు, ఉమ్మడి గుంటూరు జిల్లాలోని తాళ్లపల్లె, రొంపిచర్ల, చిత్తూరులోని వలసపల్లె, శ్రీ సత్య సాయి జిల్లాలోని పాలసముద్రం, నంద్యాల జిల్లాలోని డోన్‌లో కేంద్రీయ విద్యాలయాలు మంజూరయ్యాయి.

# దేవుడి సాక్షిగా నేను రాసినవన్నీ నిజాలే.. వైఎస్ విజయలక్ష్మి షాకింగ్ కామెంట్స్

**అమరావతి, మార్చి 20 :** కుటుంబ ఆస్తులపై దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర రెడ్డి సతీమణి విజయలక్ష్మి(కీలక వ్యాఖ్యలు చేశారు. 2009లో వైఎస్ఆర్ మరణం వరకున్న ఆస్తులన్నీ కుటుంబ ఆస్తులేనని(స్పష్టం చేశారు. ఆస్తుల పంపకం ఎప్పుడూ జరగలేదని ఆమె క్లారిటీ ఇచ్చారు. అన్ని ఆస్తులను నలుగురు మనుమళ్లకు సమానంగా పంచాలనేదే వైఎస్ఆర్ ఉద్దేశమని, ఇది ఆయన ఆదేశం కూడా అని స్పష్టం చేశారు.తమ దగ్గరి వాళ్లందరికీ తెలిసిన వాస్తవమిదని విజయలక్ష్మి అన్నారు. ఎంఓయూలో వైఎస్.షర్మిలకు రాసిన ప్రతీ ఆస్తి న్యాయంగా ఆమెకు చెందాల్సినవేనని తెలిపారు. అందుకే వైసీపీ అధినేత, తన కుమారుడు జగన్‌మోహన్ రెడ్డి మళ్లీ ఎంఓయూ రాశారని ప్రస్తావించారు. నిజానికి తనకు తక్కువే రాశారని, సరస్వతి సిమెంట్‌తో సహా ఎంఓయూలో లేని యెలహంక ల్యాండ్ కూడా



షర్మిలదేనని చెప్పుకొచ్చారు. జగన్ ఇచ్చానని చెబుతున్న నగదు షర్మిల వాటాకు ఇచ్చిన డెవిడెండ్ మాత్రమేనని స్పష్టం చేశారు. ఆస్తుల విషయంలో జగన్ తన మేనల్లుడికి, మేనకోడలికి ఇప్పటివరకు అన్యాయం చేశారని చెప్పుకొచ్చారు. ఎప్పటికైనా తనకు న్యాయం చేస్తారని జగన్ తల్లిగా ఆశిస్తున్నానని అన్నారు.ఇప్పటివరకూ ఆస్తుల పంపకం ఎప్పుడూ జరగలేదని విజయలక్ష్మి క్లారిటీ ఇచ్చారు. ఇప్పుడు చదువుతున్న షర్మిల ఆస్తుల లాంటివి వైఎస్సార్ జగన్‌కు కూడా ఇచ్చారని తెలిపారు. అది ఆస్తి పంపకం కాదని అన్నారు. నిజమేమిటో దేవుడికి, తన కొడుక్కి మాత్రమే తెలుసని చెప్పుకొచ్చారు. తమ ఆస్తులపై గోబెల్స్ ప్రచారం ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. మీరు ఎంత కాదన్నా దేవుడే న్యాయం చేస్తారని తెలిపారు. తమ ఆస్తులపై అసత్యాల ప్రచారం మానుకోవాలని వైఎస్ఆర్ భార్యగా చేతులు జోడించి అడుగుతున్నానని అన్నారు. మళ్లీ మళ్లీ మీడియాలో ప్రస్తావించొద్దని వేడుకుంటున్నానని వైఎస్ విజయలక్ష్మి చెప్పారు.

## గ్యాస్ కొరత లేదు:

**అమరావతి:** రాష్ట్రంలో గ్యాస్ కొరత లేదని ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. గ్యాస్ సరఫరాపై ఆయిల్ కంపెనీల ప్రతినిధులు, జాయింట్ కలెక్టర్లు, ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన.. ప్రజల్లో అపోహలు, ఆందోళనలు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గృహ అవసరాల కోసం ఉద్దేశించిన వంట గ్యాస్ ఎక్కడా కొరత లేదని మంత్రి తెలిపారు. గ్యాస్ నిల్వలు సరిపడా ఉన్నాయని ఆయిల్ కంపెనీలు కూడా తెలియజేశాయని చెప్పారు. అయితే గ్యాస్‌ను పక్కదారి పట్టించడం, అక్రమంగా వాణిజ్య అవసరాలకు మళ్లించడం వంటి చర్యలపై కఠినంగా వ్యవహరించాల్సిందిగా సూచించారు. జిల్లాల్లో గ్యాస్ ఏజెన్సీలు, డిస్ట్రిబ్యూటర్ల వద్ద బుకింగ్స్, డెలివరీలు, పెండింగ్ అంశాలను నిరంతరం సమీక్షించాలని జాయింట్ కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. అనుమానాస్పద లావాదేవీలు లేదా సరఫరాలో అక్రమాలు గుర్తిస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు.మంత్రి మాట్లాడుతూ.. గ్యాస్



కొరతపై ప్రభుత్వం పూర్తిగా దృష్టి సారించిందన్నారు. కేంద్రంతో సమన్వయం చేసుకుంటూ ప్రత్యామ్నాయ మార్గాలను కూడా అన్వేషిస్తున్నామని చెప్పారు. ఈ నెల 21న రావాల్సిన గ్యాస్ నౌక 25న చేరుతుందని కేంద్రం సమాచారం ఇచ్చిందని వెల్లడించారు. ప్రజలు అపోహలకు లోనుకాకుండా అవసరమైనంత మేరకే గ్యాస్ బుక్ చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అధికంగా బుకింగ్స్ చేస్తే ఇతరులకు ఇబ్బందులు తలెత్తుతాయని హెచ్చరించారు. గ్యాస్ బుకింగ్స్ ఆన్‌లైన్ ద్వారానే చేయాలని, ఓటీపీ వచ్చిన తర్వాతే బుకింగ్ ఖరారవుతుందని తెలిపారు.

## మద్యం కుంభకోణం కేసులో అవినాశ్ రెడ్డికి బెయిల్



**న్యూఢిల్లీ, మార్చి 20:** ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో కీలక నిందితుడైన ముప్పిడి అవినాశ్ రెడ్డికి సుప్రీం కోర్టులో ఊరట లభించింది. అవినాశ్‌కు సుప్రీం కోర్టు రెగ్యులర్ బెయిల్‌ను మంజూరు చేసింది. మద్యం కుంభకోణం కేసులో ఏ-7గా ఉన్న అవినాశ్ రెడ్డిని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) మూడు రోజుల పాటు కస్టడీలోకి తీసుకుంది. కోర్టు అనుమతితో జరిగిన ఈ విచారణలో అవినాశ్ కీలక విషయాలు వెల్లడించినట్లు సమాచారం.మద్యం కుంభకోణంలో కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి పాత్ర, అంతిమ లబ్ధిదారుడికి సంబంధించిన విషయాలపై అవినాశ్ రెడ్డి వివరాలు చెప్పినట్లు తెలుస్తోంది. ఈ స్కామ్‌లో రాజ్ కసిరెడ్డి ప్రధాన నిందితుడిగా ఉండగా, అవినాశ్ రెడ్డి ఆర్థిక నియంత్రణ, లావాదేవీలలో ముఖ్యపాత్ర వహించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసుకు సంబంధించి విచారణ ఇంకా కొనసాగుతోంది.

# కర్నూలు జిల్లాలో హోరాహోరీగా పిడకల సమరం

**కర్నూలు జిల్లా, మార్చి 20 :** కర్నూలు జిల్లా ఆస్పరి మండలం కైరుప్పల గ్రామం సంప్రదాయ ఉత్సవాలకు ప్రసిద్ధి. ఇక్కడ జరిగే పిడకల సమరం గ్రామ పండుగల్లో అత్యంత ఉత్సాహభరితంగా ఉండే కార్యక్రమాల్లో ఒకటి. ఆధునిక కాలంలో కూడా తమ పూర్వీకుల నాటి ఆచారాలను గౌరవిస్తూ, కైరుప్పల గ్రామస్థులు ఈ పిడకల సమరాన్ని ఏటా నిర్వహించడం విశేషం. కైరుప్పల గ్రామంలో ప్రతి సంవత్సరం ఉగాది సందర్భంగా జరిగే ప్రసిద్ధ 'పిడకల సమరం' ఈ ఏడాది కూడా అత్యంత ఉత్సాహంగా, సంప్రదాయబద్ధంగా జరిగింది.

36 మందికి గాయాలు.. అయినా తగ్గని ఉత్సాహం..ఈ ఏడాది జరిగిన పిడకల సమరంలో వీరభద్రస్వామి - కాళికాదేవికి



సంబంధించిన ఇరువర్గాల వారు ఒకరిపై ఒకరు పిడకలు విసురుకున్నారు. ఈ పోరులో సుమారు 36 మందికి నుగ్గులు(పిడకల ముక్కలు) తగిలి చిన్నపాటి గాయాలయ్యాయి. అయినప్పటికీ ఆ గ్రామంలో ఎలాంటి వివాదాలకు తావులేకుండా ఈ వేడుక అత్యంత ప్రశాంతంగా ముగిసింది. ఈ వింత సంబరాన్ని చూసేందుకు కర్నూలు జిల్లా నుంచే కాకుండా పక్క రాష్ట్రాలైన కర్ణాటక, తెలంగాణ నుంచి కూడా వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. దెబ్బలు తగిలినా అది స్వామివారి ఆశీస్సుగా భావిస్తా రు.భారీగా తరలి వచ్చిన భక్తులు.వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా.. కైరుప్ప లలో శుక్రవారం సాయంత్రం పిడకల సమరం జరిగింది. ఈ సమరం కోసం పిడకలను సిద్ధం చేశారు. ఆలయ ఆవరణలో రాశులుగా పిడకాలను ఉంచారు. మండలంలోని అస్పరి, కారుమంచి, బిల్లేకల్లు, చిన్నపల్లి, పుష్పాలదొడ్డి, యాటకల్లు, కలపరి, దొడగొండ, తురువగల్, అలారుదిన్నె, ముత్తకూరు గ్రామాల ప్రజలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు హాజరయ్యారుభద్రతా ఏర్పాట్లు.ఈ పోరు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ భద్రతను ఏర్పాటు చేశారు. ఈ పోరాటం కేవలం సంప్రదాయంలో భాగంగానే జరుగుతుంది. కార్యక్రమం ముగిసిన తర్వాత అందరూ కలిసి కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఈ సమరంలో భక్తులు తమ కోర్కెలను నెరవేర్చుకోవడం, వీరభద్ర స్వామికి పిడకలను సమర్పించడంలో భాగంగా ఆనవాయితీగా పాల్గొన్నారు.చరిత్ర, పురాణాల నేపథ్యం..పురాణాల ప్రకారం.. వీరభద్రస్వామి, కాళికాదేవి మధ్య ప్రేమ వ్యవహారం నడుస్తోందని తెలుసుకున్న కాళికాదేవి అనుచరులు(యాదవ, కురుబ తదితర వర్గాలు)

Printed, Published & Owned by BATTU LAXMI NARAYANA ; Printed at BATTU PRINTERS, PLOT NO 30, ROAD NO 2, MADHRA NAGAR, MANSURABAD, LBNAGAR R R DIST , TELANGANA. Published from BATTU.PUBLICATIONS, H.NO PLOT NO 30 ,ROAD NO 2, MADHRA NAGAR, MANSURABAD ,LBNAGAR, R R DIST. Editor: BATTU LAXMI NARAYANA, CELL:9951693876